కరీంనగర్ వార్త


కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 22 జనవరి 2026 | 16 పేజీలు



- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు
- ఒక్కొక్క స్కూలు 25 ఎకరాలలో 200 కోట్లతో
- రైతంగా, విద్యా, వైద్య, సంక్షేమానికి ఎంతో కృషి
- నూతన సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ది
- అభివృద్ధిలో దేశంలోనూ తెలంగాణ ముందంజ
- ధర్మపురి 263 కోట్లతో 19 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.. రాష్ట్ర ఉప
- ముఖ్యమంత్రి విక్రమార్క మల్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో




# ప్రపంచంతో పోటీ పడుతున్నాం

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త : అన్ని రంగాలలో ప్రపంచం తో పోటీపడుతున్నామని, తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతో పాటుగా అన్ని వర్గాల అభివృద్ధికి మా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. జగిత్యాల జిల్లాలోని పుణ్యక్షేత్రమైన ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి శ్రీకారం చుట్టారు. వీరితో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ట్రైకార్ మరియు గిరిజన కార్పోరేషన్ చైర్మన్ లు బెల్లయ్య నాయక్, తిరుపతి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి

2లో



2లో

గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు

మన గ్రామాలను అభివృద్ధి చేసుకుంటే మన తల్లికి సేవ చేసినట్లే..గ్రామపంచాయతీ సర్పంచుల ఓరియంటేషన్ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,

గ్రామాల అభివృద్ధిలో సర్పంచి కీలక పాత్ర అని ప్రతి పథకం ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ, ఆర్ డబ్ల్యు ఎస్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నూకపల్లి న్యాక్ సెంటర్ లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌లతో కలిసి పాల్గొన్నారు.

### కనుమరుగైన

## నకిలీ పాత్ర దారులు..

- ఫేక్ సర్టిఫికెట్ పాత్రధారులు ఎవరు ..?ఎక్కడ..?
- రెండు నెలలు గడిచిన వీడని ఫేక్ మిస్టరీ...
- ఫేక్ సర్టిఫికెట్ సూత్రధారులు ఇంకా ఏమైనా సర్టిఫికెట్లు తయారు చేశారా..?
- ఫోర్జరీ ఈ ఒక్క సర్టిఫికెట్‌తో ఆగిందా ..?
- ఇంకా ఉన్నాయా అనేక అనుమానాలు..
- ఫేక్ సర్టిఫికెట్ పాత్రధారులు దొరికినప్పుడే అనుమానాలు నివృత్తి అయ్యేది

2లో

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో కొల్వాయి గ్రామంలో బయటపడిన ఫేక్ సర్టిఫికెట్ ఫోర్జరీ మిస్టరీ ఇంతవరకు తేలలేదు. ఇప్పటికీ రెండు నెలలు గడుస్తున్న అసలు ఫేక్ సర్టిఫికెట్ ఫోర్జరీ ఎవరు చేశారు ఎందుకు చేశారు అనే విషయం ఎవరి ద్వార కూడా కచ్చితం గా తెలియడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. దాదాపు రెండు నెలల క్రితం తుంగూరు గ్రామ కార్యదర్శి ఫిర్యాదు ద్వారా బయటకొచ్చిన ఫేక్ ఫోర్జరీ సంతకం సర్టిఫికెట్ గురించి ఇంతవరకు తెలియకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆ సర్టిఫికెట్ ఫోర్జరీ ఒక్క సర్టిఫికెట్ తోనే ఆగిందా..? ఇంకా ఏమైనా ఉన్నయ..? ఇంకా ఎవరైనా అధికారుల సంతకాలు కూడా ఫోర్జరీ జరిగాయ..? అసలు ఏం జరిగింది? ఎవరు చెప్పట్లేదని దీని మిస్టరీ ఏంటి అనేది అంతు పట్టట్లేదని ప్రజలు చర్చించుకోవడం గమనర్హం.

## మనీ ఉన్నోళ్లకే ప్రాధాన్యం

**గెలుపు గుర్రాల కోసం వేట**

**నేతలకు తలనొప్పిగా మారిన అభ్యర్థుల ఎంపిక**

**మరోసారి వేడెక్కిన రాజకీయం**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: రాజు ఎక్కిన పల్లకి కాదోయ్... అది మోసిన బోయలేవరు..? అన్నాడు ఒక మహాకవి. తాజ్‌మహాల్.. నిర్మాణానికి రాళ్లు ఎత్తిన కూలీలేవరు..? అన్నాడు మరోకవి. ఇక్కడ ప్రజాసామ్యబద్దంగా జరిగే ఎన్నికలలో దేశంలో, రాష్ట్రంలో ఎన్నో రాజకీయ జాతీయ, ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ఇక్కడ ఏ రాజకీయ పార్టీకైన.. ఆది, పునాది ఆ పార్టీలకు కార్యకర్తలే మొదటి ఆశదీపాలు. ఆ తర్వాతనే ప్రథమ, శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నేతలు ఉంటారు. రాను రాను రాజకీయ పార్టీలు వారి పార్టీకి ఏళ్ల తరబడి జెండాలు మోసినవారు.. అవసరమైన ప్రతిసారి జైజైలు కొట్టినవారు.. ఆ పార్టీ కోసం వారి కుటుంబాలను సైతం లెక్కచేయకుండా పార్టీల కోసం ప్రాణాలిచ్చిన కార్యకర్తలు.. ఎందరో.. ఎందరెందరో.. మున్సిపల్ ఎన్నికల సమరం రోజురోజుకూ రసవత్తరంగా మారుతోంది. అధికార, ప్రతిపక్షాల మధ్య పోరు ఒక్క ఎత్తయితే, టికెట్ ఆశావహుల మధ్య అంతర్గత పోటీ మరో ఎత్తుగా మారింది. మనీ ఉన్నోళ్లకే ప్రాధాన్యత అన్న విమర్శలు బలంగా వినిపిస్తుండగా, ఎన్నికల ఖర్చుకు వెనకాడని అభ్యర్థులు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

10లో

# ప్రపంచంతో పోటీ పడుతున్నాం

**ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు**

**ఒక్కొక్క స్కూలు 25 ఎకరాలలో 200 కోట్లతో ఏర్పాటు**

**రైతంగా, విద్యా, వైద్య, బలహీన వర్గాల సంక్షేమానికి ఎంతో కృషి**

**నూతన సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ది**

**అభివృద్ధిలో దేశంలోనూ తెలంగాణ ముందంజ**

**ధర్మపురి 263 కోట్లతో 19 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టు విక్రమార్క మల్లు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :** అన్ని రంగాలలో ప్రపంచం తో పోటీపడుతున్నామని, తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతో పాటుగా అన్ని వర్గాల అభివృద్ధికి మా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. జగిత్యాల జిల్లాలోని పుణ్యక్షేత్రమైన ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి శ్రీకారం చుట్టారు. వీరితో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ట్రైకార్ మరియు గిరిజన కార్పొరేషన్ చైర్మన్ లు బెల్లయ్య నాయక్, తిరుపతి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి ..రూ.200 కోట్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి ....రూ.10 కోట్లు, ఎస్టీపీ ప్లాంటు (శుద్ధ త్రాగు నీటి కేంద్రం) నిర్మాణానికి ....రూ.17 కోట్లు, ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి ....రూ.2 కోట్లు.., మరియు మొత్తంగా 263.40 కోట్ల అంచనాతో 19 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వపరంగా, శాఖ పరంగా, ఆర్థిక శాఖ పరంగా పనులకు అనుమతులు మంజూరు చేస్తే ధర్మపురి శాసనసభ నియోజకవర్గం అభివృద్ధి పనులు జరుగుతాయని నా దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి గా నేను వాటిని వెంటనే ఆమోదం తెలిపామని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో ఒక ఉమ్మడి కుటుంబం లాంటి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన చేశాము. ప్రపంచంతో పోటీ పడే స్థాయిలో, ఇంటర్నేషనల్ స్థాయిలో ఏ రకంగా విద్యాభోదనలు, వసతులు కల్పిస్తున్నారో అదేవిదంగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లలో అందిచబోతున్నట్లు తెలిపారు. ఒక్కో స్కూల్ కు 200 కోట్ల రూపాయలతో, దాదాపు 25 ఎకరాల్లో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే పేదల గురించి,బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచన చేస్తుందని, మాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన ప్రజలకు తెలియజేయునది ఏమనగా మన బిడ్డల భవిష్యత్తే మన భవిష్యత్తు, మన తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తు అని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తు సాధించాలని తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉన్నత చదువులు చదివితే అనేక ప్రణాళికలు రూపొందిస్తారు.మరిన్ని పనులు కూడా త్వరలో ప్రకటిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నాం.

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక. రైతులు బలంగా ఉంటే రాష్ట్రం బలంగా ఉంటుంది. రైతు కుటుంబాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టింది. ఎరువులు, విత్తనాలు, మద్దతు ధర, సాగునీటి సదుపాయాల కల్పన, మార్కెట్ లింకేజీ అన్న అంశాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో చూస్తోంది. వ్యవసాయం మాత్రమే కాదు, గ్రామీణాభివృద్ధి కూడా తిరుగులేని ప్రాధాన్యం కలిగిన రంగం. గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, నీరు, రహదారులు మెరుగైందే రైతు కుటుంబాల భవిష్యత్తు కూడా మెరుగుపడుతుంది. అందుకే ఈ జిల్లాలో విద్య, త్రాగునీరు, సంక్షేమ రంగాల్లో భారీ మొత్తంలో నిర్మాణాలు చేపట్టాం.ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనానికి రూ.200 కోట్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.10 కోట్లు, ఎస్టీపీ త్రాగునీటి ప్లాంట్‌కు రూ.17 కోట్లు, అలాగే ఎస్సీ బాలుర వసతిగృహానికి రూ.2 కోట్లు కేటాయించడం ద్వారా గ్రామీణ ప్రాంతంలో మౌలిక వసతులు బలోపేతం అవుతున్నాయి.విద్యతో పాటు నైపుణ్యాలు పెరిగితే రైతు కుటుంబాల పిల్లలు కొత్త రంగాల్లో ముందుకు సాగుతారు. వ్యవసాయ రంగానికే పరిమితం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు అవుతారు. మా ప్రభుత్వం యువతకు నైపుణ్యాల పెంపును కూడా ముఖ్య ఆవశ్యకతగా చూస్తోంది. ఈ జిల్లాలో చేపట్టిన విద్యా, నీటి, సంక్షేమ నిర్మాణాలతో గ్రామీణ ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రతి కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నాం. గ్రామీణాభివృద్ధి అంటే రాష్ట్ర అభివృద్ధే. ఆ దిశగా మేము కట్టుబడి ఉన్నాం" అని పేర్కొన్నారు.వెనుకబడిన వర్గాల కోసం ప్రభుత్వం కృషి..

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది. కేవలం పథకాలు ప్రకటించడం కాదు, ఆ పథకాలు లక్ష్యానికి చేరేలా కార్యాచరణ రూపొందించడం మా ప్రాధాన్యం.ప్రత్యేకంగా విద్యారంగంలో పేద, వెనుకబడిన, అగ్రహార ప్రాంతాల విద్యార్థులకు మంచి వాతావరణం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

విద్య ఉండాలి అంటే వసతి, ఆహారం, భద్రత, పఠన వాతావరణం అన్నీ ఉండాలి. అందుకే ఈ జిల్లాలో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించాం. గ్రామాలు, మండలాలు, జిల్లాల పరిధిలో ఉన్న పాఠశాలలు మరియు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వసతి లభించడం అనేది సామాజిక న్యాయం దిశగా ఒక ముందడుగు. విద్య అవకాశాలు అందుబాటులో ఉన్నప్పటికీ, వసతి లేకపోవడం వల్ల వెనుకబడిన వర్గాలు ఎదుర్కొన్న సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకుంది అన్నారు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కృప, ధర్మపురి నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపించినందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ధర్మపురి నియోజకవర్గానికి 3 ప్యాక్స్ మంజూరు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను కోరారు.

అదేవిధంగా ధర్మపురి ని రెవిన్యూ డివిజన్, ట్రెజరీలను మంజూరు చేయాలని, వెనుగుమట్ల, దొంగతుర్తి లకు సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ను కోరగా వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా జిల్లా అభివృద్ధి మరియు నియోజకవర్గం అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తామని జగిత్యాల జిల్లాలో ప్రారంభించిన ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా సంబంధిత శాఖలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ట్రైకార్ , గిరిజన కార్పొరేషన్ చైర్మన్ లు, బెల్లయ్య నాయక్, తిరుపతి, జగిత్యాల ,పెద్దపెల్లి, రామగుండం ఎమ్మెల్యే లు, వైద్యులు సంజయ్ కుమార్ విజయ రమణ రావు, మక్కాన్ సింగ్ ఠాగూర్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, వివిధ స్థాయిల రాజకీయ ప్రతినిధులు, వివిధ స్థాయిల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కనుమరుగైన నకిలీ పాత్ర దారులు..

**కొల్వాయి ఫేక్ సర్టిఫికెట్ పాత్రధారులు ఎవరు ..?ఎక్కడ..?**

**రెండు నెలలు గడిచిన వీడని ఫేక్ మిస్టరీ...**

**ఫేక్ సర్టిఫికెట్ సూత్రధారులు ఇంకా ఏమైనా సర్టిఫికెట్లు తయారు చేశారా..?**

**ఫోర్జరీ ఈ ఒక్క సర్టిఫికెట్‌తో ఆగిందా ..? ఇంకా ఉన్నాయా అనేక అనుమానాలు..**

**ఫేక్ సర్టిఫికెట్ పాత్రధారులు దొరికినప్పుడే అనుమానాలు నివృత్తి అయ్యేది**

**బీర్ పూర్ ప్రభాత వార్త :** దాదాపు రెండు నెలల క్రితం తుంగూరు గ్రామ కార్యదర్శి ఫిర్యాదు ద్వారా బయటకొచ్చిన ఫేక్ ఫోర్జరీ సంతకం సర్టిఫికెట్ గురించి ఇంతవరకు తెలియకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆ సర్టిఫికెట్ ఫోర్జరీ ఒక్క సర్టిఫికెట్ తోనే ఆగిందా..? ఇంకా ఏమైనా ఉన్నయ..? ఇంకా ఎవరైనా అధికారుల సంతకాలు కూడా ఫోర్జరీ జరిగాయ..? అసలు ఏం జరిగింది? ఎవరు చెప్పట్లేదని దీని మిస్టరీ ఏంటి అనేది అంతు పట్టట్లేదని ప్రజలు చర్చించుకోవడం గమనర్హం.

### కనుమరుగైన నకిలీ పాత్ర దారులు..

ఏది ఏమైనా రోజులు గడుస్తున్న కొద్ది ఫేక్ సర్టిఫికెట్ ఫోర్జరీ సంతకం పాత్రధారులు కనుమరుగై పోతున్నారని ఏం జరిగిందనే విషయం ప్రజలకు తెలియట్లేదని వాపోతున్నారు. గతంలో ఒక కార్యదర్శి మాత్రమే ఫేక్ సర్టిఫికెట్ ఫోర్జరీ గురించి ఫిర్యాదు చేశారు. ఆ విధంగా ఇంకా వేరే గ్రామంలోనైనా ఫేక్ ఫోర్జరీ సంతకం జరిగిందా అనే అనుమానాలు ప్రజల్లో తీవ్రంగా తోలుస్తున్నాయి. ఈ సంతకం ఫోర్జరీ చేసిన ఫేక్ పాత్రధారులు ఎవరు అనేది తెలుస్తేనే ఇంకా ఏమైనా సర్టిఫికెట్లు తయారు చేశారా? ఫేక్ సంతకాలు చేశారా..?అనేది తెలుస్తుంది అని ప్రజలు వాపోతున్నారు.

### రెండు నెలలు గడిచిన వీడని ఫేక్ మిస్టరీ...

ఫేక్ సర్టిఫికెట్ సూత్రధారులు ఇంకా ఏమైనా సర్టిఫికెట్లు తయారు చేశా రా..? ఫోర్జరీ ఈ ఒక్క సర్టిఫికెట్ తో ఆగిందా..? ఇంకా ఉన్నాయా అనేక అనుమానాలు..రెండు నెలలుగా గ్రామాలలో ఫేక్ ఫోర్జరీ సర్టిఫికెట్ విషయం బయటపడినప్పటి నుండి ప్రభుత్వ అధికారుల సంతకాలు కూడా ఫోర్జరీ చేసి డాక్యుమెంట్స్ తయారు చేసేవారు ఉన్నారా..? అసలు అలా ప్రభుత్వ అధికారుల సంతకాలతో ఇంకా ఏమైనా ముఖ్యమైన పత్రాలను ఫోర్జరీ చేశారా ప్రజలకు ముఖ్యమైన ఇన్సూరెన్స్ లకు సంబంధించి ఫోర్జరీ సంతకాలు బయటపడితే ఇంకా వేరే ప్రభుత్వ పథకాలకు సంబంధించి కూడా సంతకాలను ఫోర్జరీ చేసి ఉండవచ్చు అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పెక్ సర్టిఫికెట్ పాత్రధారులు ఇంకా ఏమైనా సంతకాలు ఫోర్జరీ చేసి సర్టిఫికెట్లు తయారు చేశారా లేదా ఒకవేళ అలా చేస్తే అవి బయటపడేది ఎప్పుడు వాటి వలన ప్రజలు మోసపోయి తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని తెలు స్తుంది. ఫోర్జరీ ఈ ఒక్క సర్టిఫికెట్ తో ఆగిందా ఇంకా ఉన్నాయా అనేక అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శి సంతకం పోర్జరి చేసిన వారు ఇతర ప్రభుత్వ అధికారుల సంతకాలు కూడా పోర్జరి చేసే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. పేక్ సర్టిఫికెట్ పాత్రధారు లేవలో బయటపడ్డప్పుడే ప్రజలలో నెలకొన్న అనుమానాలు నివృత్తి అయ్యేదని ప్రస్తుతం కొల్వాయ్ గ్రామంలో నెలకొన్న పరిస్థితుల్ని చూస్తే తెలుస్తుంది. ఈ పెక్ సర్టిఫికెట్ ఫోర్జరీ సంతకం ఒక గ్రామానికి పరిమితం కాకుండా మండలంలో ఇతర గ్రామాలలో కూడా ఏమైనా ఇటువంటి సంఘటనలు జరిగాయా లేవా అనే అనుమానాలను సందేహాలను అధికారులు నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి

*గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు*

*మన గ్రామాలను అభివృద్ధి చేసుకుంటే మన తల్లికి సేవ చేసినట్లే..*

*గ్రామపంచాయతీ సర్పంచుల ఓరియంటేషన్ ఐదు రోజుల శిక్షణ*

*కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క*

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచి కీలక పాత్ర అని ప్రతి పథకం ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ, ఆర్ డబ్ల్యు ఎస్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారుజగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నూకపల్లి న్యాక్ సెంటర్ లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ, ఆర్ డబ్ల్యు ఎస్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క), జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మూడు విడతలుగా 385 మంది సర్పంచ్ లకు శిక్షణ అందిస్తున్నామని ఈ నెల 19 నుండి 23 వరకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు మొదటి విడుత 122 సర్పంచ్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇక్కడికి ఆహ్వానించినందుకు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కు అభినందనలు తెలిపారు. గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఆశలు, ఆశయాలు, లక్ష్యాలు పెట్టుకొని, ఎదురైన ఇబ్బందులను తట్టుకొని ప్రజల చేత ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు, గుర్తించిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించే విధంగా పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచించారు. మనం శాశ్వతం కాదు, మన పదవులు శాశ్వతం కాదు, కానీ మనం చేసే పనులు ఎప్పటికీ శాశ్వతం అని ప్రజలకు ఎల్లప్పుడూ గుర్తు ఉంటాయని తెలిపారు. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు చేరుతాయని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు, పన్నులు ముఖ్యంగా గ్రామాలను అభివృద్ధి పరచాలంటే పాలనాపరంగా ఏం కావాలో ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకోవచ్చని అన్నారు. మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటే మన తల్లికి సేవ చేసినట్లే, మన గ్రామానికి మంచి పని చేస్తే గ్రామ ప్రజలు మనల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు. మనపేరు గ్రామంలో చిరస్థాయిలో నిలిచిపోయే విధంగా అహర్నిశలు పనిచేయాలి. సర్పంచులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ సుపరిపాలన అందించి గ్రామాలను అభివృద్ధి పరుస్తూ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. గ్రామంలో నిరుపేదలను గుర్తించాలని వారికి ప్రభుత్వం ద్వారా లబ్ది అందేలా చూడాలని, బాల్య వివాహాలపై అవగాహనా కల్పించాలని, యువతకు నైపుణ్య శిక్షణ అవకాశాలు అందేలా చూడాలని గ్రామ ప్రథమ పౌరులు గా మీరు అన్ని వర్గాల అభివృద్ధి కి మరియు గ్రామ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయితీలకు 277 కోట్లు మంజూరు చేసిందని గత రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన కేంద్ర ప్రభుత్వ నిధులు 2000 కోట్లు త్వరితగతిన వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. వచ్చిన నిధులను గ్రామంలో ప్రాధాన్యత ప్రకారం మరియు గ్రామసభలో తీసుకున్న తీర్మానాల ప్రకారం ప్రజా ఉపయోగ పనులను గుర్తించి వాటికోసం వినియోగించాలని తెలిపారు. గ్రామాల్లో సర్పంచులుగా ఎన్నికైన మీరు పంచాయితీ కార్యదర్శులను అలాగే ఇతర అధికారులను మరియు ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని సుపరిపాలన అందించాలని మీ గ్రామాలను ఆయా గ్రామాలని ఆదర్శవంతమైన గ్రామాలుగా మరియు ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేరళ రాష్ట్ర గ్రామాలను ఆదర్శంగా తీసుకుని మీరు కష్ట పడి పనిచేసి మీ గ్రామాలను అభివృద్ధి లో ముందంజ లో ఉంచి ఉత్తమ గ్రామాలుగా అవార్డులు సాధించే విధంగా కృషి చేసి దేశంలోనే మన తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచాలని అలాగే జగిత్యాల జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచే విధంగా మీరంత కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జెడ్పీ సి.ఈ.ఓ గౌతం రెడ్డి, డి ఆర్ డి ఓ రఘువరన్, డిప్యూటీ సిఈవో పి. నరేష్, జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్, బి డబ్ల్యు ఓ బి. నరేష్, పంచాయతీ రాజ్ ఈఈ లక్ష్మణ్ రావు, శిక్షణ జిల్లా పంచాయతీ అధికారి, రేవంత్, ఎంపిడివోలు, ఎంపివోలు, టివోటిలు, సంబంధిత అధికారులు, డిపివో కార్యాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో.. హోంగార్డు బరితెగింపు..

దంపతులను చంపుతానంటూ బెదిరింపులతో..

సిపి గౌస్అలం, ఎసిపి మాధవిలకు ఫిర్యాదు..

## పోలీస్‌స్టేషన్‌లో అడ్మినిస్ట్రేషన్ శూన్యమంటూ పట్టణ ప్రజల ఆగ్రహం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పోలీస్ స్టేషన్ ఒకనాడు తెలంగాణ రాష్ట్రానికి అత్యుత్తమ మోడల్ పోలీస్ స్టేషన్‌గా పేరు ప్రఖ్యాత గడించిన స్టేషన్ అనాటి అధికారులు అడ్మినిస్ట్రేషన్ చట్టానికి లోబడి ప్రజలతో మమేకమై నేరాలను నియంత్రిస్తూ ప్రజల సహకారంతో స్టేషన్‌ను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దిన చరిత్ర ఈ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన అధికారులది. ఇటీవల కాలంలో జమ్మికుంట పోలీస్‌స్టేషన్ పరిదిలో ఇటు పట్టణంలో ఇండ్ల తాళాలు పగులగొట్టి అనేక దోపిడి దొంగతనాలు జరిగాయి. అటు గ్రామాలలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు పగులగొట్టి కాపర్‌వైర్ దొంగతనం చేయడం, మంగళవారం జరిగే అంగడిలో వందలాది విలువ గల సెల్‌ఫోన్‌లు దొంగలు కొట్టేసిన ఫిర్యాదులు చేసిన ఇక్కడ రక్షించే నాథుడే కరువయ్యాడు. అధికారుల నిర్లక్ష్యమో.. అలసత్వమో.. ఎమో కానీ యదా రాజా.. తథ ప్రజా అన్నట్లుగా అధికారుల ఊదాసిన వేఖరితో సిబ్బంది క్రమశిక్షణ తప్పుతున్నారు. అలాంటి సంఘటనే ప్రజల ప్రాణాలను, మానాలను రక్షించవల్సిన ఖాకీ యూనిఫాం వేసుకున్న జమ్మికుంట హోంగార్డు ఒక వివాహిత మహిళపై అమెకు వేరొకరితో సంబంధం ఉందంటూ సోషల్ మీడియాలో ఆ వివాహిత భర్తతో పాటు, పలువురికి మెసేజ్‌లు పెట్టడంతో భార్య, భర్తలు అసలు విషయాన్ని గుర్తించి గతంలోనే జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ విషయాన్ని గుట్టుచప్పుడు కాకుండా అధికారులు గోప్యంగా ఉంచారు. జైలుకెళ్లి బేలుపై వచ్చిన సదరు హోంగార్డు ఆ ఇద్దరు భార్యభర్తలను చంపుతానంటూ గత కొద్ది రోజులుగా వెంబడిస్తూ బెదిరింపులకు గురిచేయడంతో ఆ ఖాకీ హోంగార్డు ప్రభాకర్ నుండి తమకు ప్రాణభయం ఉందని, తమను కాపాడలంటూ బాధిత మహిళ, ఆమె భర్త బుధవారం కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ మహ్మద్ గౌస్అలంకు, ఎసిపి వాసంశెట్టి మాధవికి వారు ఫిర్యాదు చేసారు. అనంతరం హోంగార్డు ప్రభాకర్ వల్ల సమాజంలో జీవించలేకపోతున్నామని మాకు రక్షణ కల్పించాలంటూ జమ్మికుంట ప్రెస్‌క్లబ్‌లో దంపతులు, వారి తల్లిదండ్రులు మీ డియా సమా వేశం ఏర్పాటు చేసారు.



తన మీద కక్షకట్టిన హోంగార్డు ప్రభాకర్ పారాయి పురుషుడితో తనకు ఆక్రమ సంబంధం ఉందని తన భర్తకు మేసేజ్ పెట్టి తమ కుటుంబాన్ని విడదీయడానికి కుట్రలు పన్నుతున్నాడని బాధిత మహిళ కన్నీరుమున్నీరుగా విలపించింది. హోంగార్డు ప్రభాకర్ సామాజిక మాధ్యమాలలో పెట్టిన మేసేజ్‌ల చిట్టాను ఆమె విలేకరుల ముందు వెల్లడించింది. ఈ మేసేజ్‌ల వల్ల ముందుగా భార్య, భర్తల మధ్య గొడవలు జరిగాయని, ఆ తదుపరి వాస్తవాలు గ్రహించి హోంగార్డుపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మేము ఫిర్యాదు చేసి జైలుకు పంపించామన్న కోపంతో మమ్ములిద్దరని చంపుతానంటూ హోంగార్డు ప్రభాకర్ బెదిరిస్తున్నాడని, మేము ఎక్కడివెళ్తే అక్కడికి వెంబడిస్తున్నాడని, తమ కదలికలపై నిఘా పెడుతున్నాడని, మేము భయంతో బ్రతకలేకపోతున్నాం.. మమ్మల్ని కరీంనగర్ జిల్లా పోలీస్ అధికారి గౌస్అలం, ఎసిపి మాధవి మాకు ప్రాణరక్షణ కల్పించాలని వారు చేతులెత్తి ప్రార్థించారు. పోలీస్ స్టేషన్‌కు చెందిన ఒక హోంగార్డు ఇంత దుర్మార్గానికి పాల్పడిన ఇక్కడి అధికారులు ఆయనను పలు సందర్భాలలో వెనుకెసుకు రావడం పట్ల పట్టణ ప్రజలు స్టేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమాజంలో ఒక సాధారణ వ్యక్తి తప్పుచేస్తే.. ఒక తీరు. రక్షించవల్సిన హోంగార్డే మానప్రాణాలకు హానీ కల్గిస్తే ఆయనకు ఒక మర్యాద.. స్టేషన్ అధికారుల తీరుపట్ల పట్టణ ప్రజలకు సదాభిప్రాయం లేకపోవడం గమనార్హం. ఆ కుటుంబానికి ఏం జరిగిన హోంగార్డు ప్రభాకర్ బాధ్యుడని వారి తల్లిదండ్రులు విలేకరుల సమావేశంలో తేల్చిచెప్పారు. ఈ సంఘటనపై పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ అదికారులు ప్రభుత్వ ఉద్యోగులపైన, పౌరులపైన దురుసుగా మాట్లాడుతున్న తీరుపైన ఉన్నతాధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాలి.

# ఎస్సీ స్టడీ సర్కిల్‌కు నిధులు మంజూరు చేయాలని భట్టిని కోరిన జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలోని అంబేద్కర్ ఎస్సీ స్టడీ సర్కిల్‌కు శాశ్వత భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను తన లేఖ ద్వారా కోరారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణ అందిస్తూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు శిక్షణ, హాస్టల్ సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారీగా 11 ఎస్సీ స్టడీ సర్కిళ్లను మంజూరు చేసినట్టు పేర్కొన్నారు.ప్రస్తుతం జగిత్యాల జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ ఒక ప్రైవేట్ భవనంలో కొనసాగుతుండటంతో, సరిపడా తరగతి గదులు, వసతి గృహాలు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున శిక్షణ తీసుకునే అభ్యర్థులకు శాశ్వత భవనం నిర్మాణం అత్యవసరమని ఈ మేరకు జగిత్యాల పట్టణంలోని ఎస్ఆర్ఎస్పీ క్యాంప్ ప్రాంతంలో, ధారూర్ క్యాంప్ పరిధిలో సర్వే నెంబర్లు 218, 219, 221లలో ప్రభుత్వ భూమిని గుర్తించినట్టు లేఖలో వివరించారు. ఈ భూమి విస్తీర్ణం సుమారు 0.25 ఎకరాలు ఉండగా, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ దీనిని గుర్తించడం జరిగిందని ఈ భూమిలో అంబేద్కర్ ఎస్సీ స్టడీ సర్కిల్‌కు శాశ్వత భవనం నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేసి, జగిత్యాల జిల్లా పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉచిత శిక్షణ, హాస్టల్ సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి డిప్యూటీ సీఎంకు విజ్ఞప్తి చేశారు.

## నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**రామగిరి, ప్రభాతవార్త:**



నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని సింగరేణి ఆర్జీ 3 జిఎం సుంకర మధుసూదన్ అన్నారు. జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరం సంబంధిత అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో భద్రత, యంత్రాల పనితీరు, ఉత్పత్తి, ఉత్పాదక, రవాణా మొదలగు అంశాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్స రానికి నిర్దేశించిన లక్ష్యాలను రక్షణ తో సాధించు కోవాలని, భారీ యంత్ర లను పూర్తి స్థాయి లో ఉపయోగించు కోవాలని, అందుకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులు, ఆపరేటర్స్ సహకరించాలని అందుకోసం అందరం కలిసికట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించుకోవడానికి కృషి చేయాలని భద్రత విషయంలో ఏమాత్రం అశ్రద్ధ చేయకూడదని, భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించుకోవాలని, అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని సూచించారు.

## పిసిపిఎన్‌డిటి అడ్వైజరీ కమిటీ సమావేశం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో పిసిపిఎన్‌డిటి అడ్వైజరీ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. డిఎంఅండ్‌హెచఓ డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. జిల్లాలో 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయ్యాయని అన్నారు. ఇందులో 2 నాన్ ఫంక్షన్‌లో ఉన్నాయని తెలిపారు. వీటిలో ప్రతి నెల 8 నుండి10 కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నామని అన్నారు. ఈ నెల కూడా తనిఖీ నిర్వహించామని తెలిపారు. మన జిల్లాలో లింగ నిష్పత్తి ప్రతి 1000 మంది మగ పిల్లలకు 934 ఆడ పిల్లలు ఉన్నారన, ఈ తారత మ్యాన్ని తగ్గించాలని, ఆడ పిల్లల పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదివిద్దాం అని అన్నారు. ఆడ బిడ్డ అయినా మగ బిడ్డ అయిన సమానమే అని చెప్పారు. ఈ సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రిలో డిఎం అండ్‌హెచఓ డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని ప్రణీత్ పిల్లల హాస్పిటల్, ప్రైమ్ డయాగ్నొస్టిక్ కేంద్రం, నిత్య డయాగ్నొస్టిక్ కేంద్రాల్లో ఈ తనిఖీలు చేశారు. రికార్డులు, సిబ్బంది వివరాలను, వారి అర్హతలను, బయో మెడికల్ వేస్టేజ్ మేనేజ్ మెంట్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్2010 నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.

# నేరాలు-దారుణాలు

## కనగర్తి గ్రామంలో అక్రమ ఇసుక రవాణా

ట్రాక్టర్ సీజ్ డ్రైవర్‌పై కేసు నమోదు

**ప్రభాతవార్త కోనరావుపేట:**



కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కనగర్తి గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్టు నమ్మదగిన సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు నిన్న రాత్రి కోనరావుపేట ఎస్సై కే. ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది కనగర్తి గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించగా, ట్రాక్టర్ డ్రైవర్ ఓడెల రమేష్ , పై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని కోనరావుపేట పోలీసులు వెల్లడించారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామనిఅన్నారు

## శతాధిక వృద్ధురాలు మృతి

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన మొగిలిపాల సాయమ్మ (101) అనే శతాధిక వృద్ధురాలు మృతి చెందింది. స్థానికలు తెలిపిన కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సాయమ్మ మృతి చెందే వరకు తన సొంత పనులు చేసుకునేదని, 100 సంవత్సరాలు జీవించి ఇతరులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. సాయం అభివృద్ధితో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. మృతురాలికి కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు

## కాచారం గ్రామానికి వరం

### II కెవి సబ్ స్టేషన్ మంజూరు

**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండలంలోని కాచారం గ్రామానికి నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు కావడంతో గ్రామంలో హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో రూ.2 కోట్ల 90 లక్షల వ్యయంతో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృషితో ఈ సబ్ స్టేషన్‌కు అనుమతి లభించడం గ్రామ ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎంతో ఉపశమనం కలిగిస్తోంది. గత కొంతకాలంగా తక్కువ వోల్టేజ్, అంతరాయం కలిగిన విద్యుత్ సరఫరాతో ఇబ్బందులు పడుతున్న కాచారం రైతులు, గ్రామస్తులు ఎప్పటి నుంచో ఈ సబ్ స్టేషన్ కోసం ఎదురుచూస్తున్నారు.నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు వల్ల కాచారం గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా లభించనున్నది. వ్యవసాయ మోటార్లు సక్రమంగా నడవడంతో పాటు పంటలకు సాగునీటి సమస్య తీరనుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గృహావసరాలు, చిన్న పరిశ్రమలకు కూడా విద్యుత్ సమస్యలు తగ్గుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ కీలక మౌలిక వసతి కల్పనకు సహకరించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల వరకు చేరడం ఆనందకరమని ఆయన పేర్కొన్నారు.

## అర్హులకు ప్రభుత్వ పథకాలు

సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని కొత్తపల్లి సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ అన్నారు. బుధవారం గ్రామంలోని లబ్ధిదారులకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయగా, ప్రొసిడింగ్స్‌ను సర్పంచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేందర్ రావు, ఉప సర్పంచ్ సిరాలపు శ్రీనివాస్, సిరాలపు లావణ్య, మెట్టు రాజేందర్, కనుకుంట్ల లక్ష్మి, సూరంపల్లి అజయ్, కలవేన సతీష్, పెర్క రాజేందర్ ఉన్నారు.

# విద్యనే భవిష్యత్తుకు పునాది

**బిజెపి వేములవాడ**

**నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్**

కథలాపూర్ ప్రభాతవార్త



విద్యతోనే భవిష్యత్తుకు పునాది అని కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ ప్రారంభించిన మోడీ గిఫ్ట్ కార్యక్రమం కథలాపూర్ మండలంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారుఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం తక్కల్లపల్లి, బొమ్మెన, పోతారం, అంబారిపేట, తండ్రియాల, గంభీర్పూర్ గ్రామాలకి చెందిన 10వ తరగతి విద్యార్థులకు ముఖ్య అతిథిగా పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ విద్యార్థులకు స్వయంగా సైకిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వికాస్ మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ముందుకు సాగాలన్నదే కేంద్ర మంత్రి బండి సంజయ్ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పాఠశాలలకు చేరుకునే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని. ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అమలు చేస్తున్నారని అన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి స్పందించే నాయకత్వం బండి సంజయ్ దని డాక్టర్ వికాస్ పేర్కొన్నారు.విద్యే అభివృద్ధికి మూలమని నమ్మే భారతీయ జనతా పార్టీ.కరీంనగర్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ కుటుంబాలకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆయన సూచించారువిద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు బానిసవకుండా క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు విద్యతో పాటు నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని అన్నారు. మంచి అలవాట్లు అలవరుచుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ కుటుంబాలకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కంటే సత్యనారాయణ,బద్రి సత్యం, వినోద్ రెడ్డి, గాంధారి శ్రీనివాస్, రాచమడుగు శ్రీనివాసరావు, ధర్మపురి జలంధర్, గడిల గంగాప్రసాద్,వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లితండ్రులు, అన్ని గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మండలంలో ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రం తో పాటు కొండాపూర్ గ్రామంలో మహర్షి భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శివలింగానికి, స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.పురాణాల్లో అత్యంత ప్రాధాన్యత కల్గిన ప్రజలు ఇష్టంగా చెప్పుకునే కథల్లో అగ్రభాగన నిలిచే మార్కండేయుని జయంతి సందర్బంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుటుంబాలతో సహా స్వామివారికి అభిషేకం నిర్వ హించి అన్నప్రసాదలను స్వీకరించారు. అనంతరంనిర్వాహకులు మట్లాడుతూ మార్కండేయుడు శివరాదానతో మృతువునుజయించిన చిరంజీవుదన్నారు. శుక్లపక్షచతుర్థి తిథిలొ వచ్చిన జయంతికిఅన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అనుమల్ల విలాస్, చేపూరి నాగరాజు, గోస్కి మధు, అనుమల్ల బుచ్చన్న, ఇట్టే గణేష్, కమలాకర్, శంకర్, కుందెన సత్యనారాయణ,మ్యాకల రాజేశం, కిషోర్,మాస్టర్ గణేష్, వడ్లగట్ట గణేష్,బండారి మహేష్, వజ్రలింగం, లక్షి ్మపతి పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయాల ప్రవేశనికి దరఖాస్తు గడువు పొడిగింపు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

రాష్ట్రంలోని సాంఘీక సంక్షేమ బీసి, గిరిజన, జనరల్ గురుకుల విద్యాలయాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు తేది జనవరి 25వ తేది వరకు పొడిగించినట్లు తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సమన్వయ అధికారి బండి బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తమ ఉపాధ్యాయులతో కలిసి పరిసర గ్రామాలలో తల్లి, తండ్రులను కలిసి గురుకుల పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలతో నిష్ణాతులైన ఉపాద్యాయులతో ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాటలు వేస్తూ శారీరక, మానసిక ధ్రు ఢత్వానికి క్రీడలలో విద్యార్థులను ప్రోత్సహి స్తున్నామని గురుకులాలు అంటే విజ్ఞాన భాండా గారాలని, ఈ అవకాశాన్ని తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకొనేవారు సంబంధిత ధ్రువ పత్రాలతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగూడెం గ్రామంలో ఘనంగా మహర్షి భక్త మార్కండేయ జయంతి

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహర్షి భక్త మార్కండేయ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు నిదర్శనంగా నిలిచిన ఈ కార్యక్రమం ప్రజల్లో ధార్మిక భావనలను మరింత బలపరిచింది. ముందుగా మహర్షి మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యులు అందరికి మిఠాయిలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. పురాణ గాథల్లో చిరస్థాయిగా నిలిచిన మహర్షి మార్కండేయుని జీవితం యువతకు ప్రేరణగా నిలుస్తుందనే అభిప్రాయాన్ని సంఘ నాయకులు వ్యక్తం చేశారు.మరణాన్ని జయించిన మహానుభావుడిగా పురాణాల్లో ప్రసిద్ధి చెందిన మార్కండేయుడు భక్తికి, ధర్మానికి ప్రతీకగా నిలిచారని, ఆయన జయంతిని జరుపుకోవడం ద్వారా నేటి తరానికి నైతిక విలువలు, ఆధ్యాత్మిక దృక్పథం అలవడుతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షులు ఆడెపు రాములు, ఉపాధ్యక్షులు నారాయణ, రాము, మధు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా స్వశక్తి సంఘాల భవనాల నిర్మాణానికి భారీ నిధుల మంజూరు

భీమారం/మేడిపల్లి, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను లక్ష ్యంగా చేసుకుని కీలక ముందడుగు వేసింది. మహిళా స్వశక్తి సంఘాలకు సొంత భవనాలు కల్పించే దిశగా రూ.1 కోటి 50 లక్షల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మేడిపల్లి మండల పరిధిలోని 6, భీమారం మండల పరిధిలోని 9, మొత్తం 15 మహిళా స్వశక్తి సంఘాల భవనాల నిర్మాణానికి ఒక్కో సంఘానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఆయన పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే వారికి మౌలిక సదుపాయాలు అత్యంత అవసరమని, అందులో భాగంగానే సంఘాలకు శాశ్వత భవనాలు అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ నిధులు మహిళల స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# కోరుట్ల వార్త

## పుర పోరులో సిపిఐ అభ్యర్థులు గెలిపించండి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ తరఫున మున్సిపల్ లో పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కోరారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్లో పట్టణ కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో వివిధ వార్డుల సమస్యల పట్ల అవగాహన కలిగి అనేక సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి సంక్షేమ పథకాలు హక్కులు సాధించి ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులను గెలిపించాలని కోరారు. ఏడవ వార్డు లో ఎస్టీ రిజర్వేషన్ బదులు 99 శాతం ఉన్న బీసీలుగా ఓటర్లుగా ఉన్న కాలనీకి బీసీ రిజర్వేషన్ కల్పించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ నేతలు ఎండి ముక్రం, ఎండి మోలానా, ఎన్నం రాధా, ఎండి సమీర్, తిప్పర్తి రమేష్, రామిల్ల రాంబాబు, చిన్న శ్రీనివాస్, ఎండి హాలీ, చింతకింది గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల డిపోలో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో యాక్సిడెంట్ ప్రోన్ డ్రైవర్స్, వారి కుటుంబ సభ్యులతో ప్రమాదాల నివారణ పై డిపో మేనేజర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. డిపో మేనేజర్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు డ్యూటీ కి వచ్చే ముందు పూర్తి జాగ్రత్తలు, తగినంత విశ్రాంతి తీసుకోమని చెప్తూ దుర అలవాట్లు మానుకోవాలన్నారు. కుటుంబ సమస్యలు ఏమైనా ఉంటే వాటిని డ్యూటీలోకి వచ్చే ముందు వదిలేస్తూ పూర్తి ఏకాగ్రతతో డ్రైవింగ్ చేస్తూ ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా ఉండాలని డ్రైవింగ్ చేస్తున్న సమయంలో సెల్ ఫోన్ లో మాట్లాడవద్దని తెలిపారు. కుటుంబ సభ్యులు యజమానికి పూర్తి సహకారాన్ని అందిస్తూ డ్యూటీ టైంలో వారికి భోజనానికి, టైం కు గోలీలు గాని వేసుకునేటట్లు తెలియజేయాలని, ఆరోగ్యవంతంగా ఉండటానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ గంగారాం, డిప్యూటీ సూపర్డెంట్ ఫైనాన్స్ బాబు, సెక్యూరిటీ గార్డు సాగర్, ఎస్టిఐ లక్ష ్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్ ల వద్ద పోలీస్ స్టాపర్స్ ఏర్పాటు

కోరుట్ల, ప్రభాతవార్త :




అరైవ్ అలీవ్ ప్రోగ్రాము లో భాగంగా బుధవారం కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై గల బ్లాక్ స్పాట్ ల వద్ద పోలీస్ స్టాపర్స్ ఏర్పాటు చేశారు. మండలంలోని మోహన్ రావుపేట్, వెంకటాపూర్ ఎక్స్ రోడ్, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వద్ద రోడ్డుపైన పోలీస్ స్టాపర్స్ ఏర్పాటు చేసి, గ్రామస్తులతో మాట్లాడుతూ రోడ్డు యాక్సిడెంట్లు జరగకుండా నివారించడంలో, పోలీసు వారి సలహాలు సూచనలు తప్పక పాటిస్తూ పోలీసువారికి సహకరించాలని కోరారు.

# రైతులకు ఊతం

ఎలకలపల్లిలో రాయితీ యంత్రాల పంపిణీ

యూరియా సబ్‌సెంటర్ ప్రారంభం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలం ఎలకలపల్లి గ్రామంలో బుధవారం రైతులకు శుభవార్త అందింది. రామగుండం ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. అలాగే గ్రామంలో నూతనంగా యూరియా బ్రాంచ్ ను ప్రారంభించారు. రామగుండం నియోజకవర్గానికి సుమారు రూ.23 లక్షల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను ప్రభుత్వం అందజేసింది. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం రాయితీతో రోటావేటర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, కల్టివేటర్లు, పవర్ టిల్లర్లు, వరి గడ్డి కోత యంత్రాలు, కలుపు తీసే యంత్రాలను రైతులకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇంతకుముందు ఎలకలపల్లి, గుంటూరుపల్లి, లక్ష్మీపూర్ ప్రాంత రైతులు యూరియా కోసం కన్నాల, కమాన్‌పూర్ ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు నూతనంగా ప్రారంభించిన సబ్ సెంటర్ ద్వారా ఈ గ్రామాలకు నేరుగా నిరంతర



యూరియా సరఫరా అందనుంది. ఇందుకోసం పాలకుర్తి వ్యవసాయ శాఖ నూతన బ్రాంచ్ లైసెన్సును జారీ చేసింది. కొన్నేళ్లుగా నిలిచిపోయిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రభుత్వం పునఃప్రారంభించడంతో రైతులకు ఊరట లభించిందని అధికారులు తెలిపారు. ఈ పథకం కింద మొత్తం 15 రకాల యంత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాలిపెల్లి తిరుపతి, ఎలకలపల్లి, గుంటూరుపల్లి సర్పంచులు, జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్, పాలకుర్తి వ్యవసాయ అధికారి బండి ప్రమోద్, రామగుండం వ్యవసాయ అధికారి కొప్పుల ప్రకాష్, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాలు నియంత్రణ

గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాద్ రావు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాలు నియంత్రించవచ్చని గోదావరిఖని టూటౌన్ సిఐ ప్రసాద్ రావు అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గోదావరిఖని టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమ, నిబంధనలపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోటార్ వెహికల్ నడుపుతున్న ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, హెల్మెట్ ధరించాలని, హెల్మెట్‌కు గల క్లిప్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, ట్రిబుల్ రైడింగ్ చేయకూడదు, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చాలా ప్రమాదమని తెలిపారు. పిలియన్ రైడర్ కూడా హెల్మెట్ ధరించాలని తెలిపారు. కార్, ఇతర ఫోర్ వీలర్



వాహనాలను నడుపుతున్న వారు కచ్చితంగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మైనర్ పిల్లలు బండి నడపడం చాలా ప్రమాదమని, మైనర్లకు బండి ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ సిగ్నల్స్ గమనిస్తూ బండి నడపాలని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబాలు చిన్న భిన్నమవు తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసులు సిబ్బంది, విద్యార్థులున్నారు.

## హెల్మెట్ ఉంటేనే.. పెట్రోల్ పోయాలి

పెట్రోల్ బంక్ నిర్వాహకులకు ఎస్సై వెంకట్రాజం సూచన

ప్రభాతవార్త, వేములవాడ రూరల్:




హెల్మెట్ ఉంటేనే ..ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పెట్రోల్ పోయాలని బంక్ యజమానులకు వేములవాడ రూరల్ ఎస్సై సిహెచ్. వెంకట్రాజ సూచించారు. రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాలను ప్రతి బంక్ యజమానులు తమ బంక్ లో నో హెల్మెట్ .. నో పెట్రోల్ ను అమలు చేయాలని ఎస్సై కోరారు. మండలంలోని హనుమాజీపేట పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాలని, వాహన దారులు హెల్మెట్ కచ్చితంగా పెట్టుకొని వాళ్ళ ప్రాణ రక్షణ చేసుకునే విధంగా చేయుటకు, నో హెల్మెట్ నో పెట్రోల్ విధానం ను ప్రతీ ఒక్క ప్రయాణికుడు విధిగా పాటించాలని కోరారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న నాగం కుమార్

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో మల్లికార్జున స్వామిని మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ బుధవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు, స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ మల్లికార్జున స్వామి పట్నాల మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు, అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,ఆశిరెడ్డి పల్లె సర్పంచ్ బొజ్జ మల్లేశం కూడ స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు నాయకులను శాలువతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి బొడిగె లావణ్య అనిల్,ఉప సర్పంచ్ శనిగారపు స్వామి నాయకులు ఎగోలపు శ్రీనివాస్, నాగరాజు, బొల్లిపే ల్లి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలో భక్త మార్కండేయ స్వామి జయంతి

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెల పద్మశాలి సంఘ అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు అనంతరం సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయ స్వామి సేవలు సమాజానికి ఎంతో ఉపయోగం పడిందని వారి సేవలను గుర్తు చేసి వారిని కొనియాడారు ఈ కార్యక్రమంలో క్యాతం వెంకటేశ్వర్లు మెరుగు భీష్మచారి మెరుగు సారంగం తాటికొండ రామచంద్రం క్యాతం రాజేంద్రప్రసాద్ క్యాతం శ్రీనివాస్ క్యాతం సత్యనారాయణ క్యాతం మల్లేశం తాటికొండ సత్యనారాయణ క్యాతం లింగమూర్తి బూర రామచంద్రం బైరి వినోద్ వంగరి రమేష్ ఆడెపు రవి ఖ్యాతం సదానందం దాసరి శంకర్ తో పాటు పద్మశాలి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎక్స్‌గ్రేషియా చెక్ అందజేత



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో 02.05.2025న 28వ వార్డుకు చెందిన ఉప్పు శంకర్ ఇంటిలో కరీంనగర్ చింతకుంట నివాసి గజ్జెల శ్రీనివాస్ ప్లంబింగ్ వర్క్ చేస్తుండగా, గోడలకు చిపింగ్ చేయడం వల్ల విద్యుత్ ప్రసారం అయ్యి ఇంటి వైరింగ్ నుండి తాను వాడిన ఇనుప పరికరం ద్వారా విద్యుత్ షాక్‌తో మరణించాడు. కాగా రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ శాఖ నుంచి రూ.5వేల ఎక్స్‌గ్రేషియా చెక్ మంజూరు కాగా, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు గడ్డం వైష్ణవి, దివ్య, కనకలక్ష్మిలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎడిఇ ఆంజనేయ రావు, పెద్దపల్లి టౌన్ ఎఇ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మస్రత్, కార్యకర్తలున్నారు.

## రోడ్డు ప్రమాదాలకు అజాగ్రత్తే ప్రధాన కారణం -ఎస్సై రమేష్


ఓదెల ,ప్రభాతవార్త:



ఓదెల మండలంలో పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఓదెల మోడల్ స్కూల్, మోడల్ జూనియర్ కాలేజ్లో అరైవ్ అలైవ్ పై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, .మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, ప్రాణనష్టం, కుటుంబాలపై పడే దుష్ప రిణామాల గురించి వాహనదారులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం మత్తులో వాహనం నడపడం కేవలం చట్ట విరుద్ధమే కాకుండా, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదమని స్పష్టంగా తెలిపారువాహనం దారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలి. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ నీ వాడకూడదని.మైనర్లు డ్రైవింగ్ చేయరాదని సరైన డ్రైవింగ్ లైసెన్సు ఉన్న వ్యక్తి మాత్రమే వాహనాలు నడపాలని రాంగ్ పార్కింగ్, ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వంటి చర్యలు ప్రాణాలకే ముప్పు తెస్తాయని హెచ్చరించారు విద్యార్థులతో రోడ్ సేఫ్టీ గురించి ప్రతిజ్ఞ చేయించినారు నోటీస్ బోర్డ్ లో రోడ్ సేఫ్టీ పోస్టర్స్ ని అతికించారు ఈకార్యక్రమంలో విద్యార్థులు ప్రిన్సిపల్ శ్రీనివాస్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన ఈద

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ పరిధి ఉషనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బాల శివప్రసాద్ కుటుంబాన్ని బుధవారం మాజీ ఐడిసి చైర్మన్ ఈద శంకర్ రెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు మరణించిన కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు గ్రామానికి చెందిన వివిధ కారణాలవల్ల మరణించిన నోముల కొమరమ్మ పెండ్లి కొమురయ్య కొమ్ము లచ్చయ్య పెండ్లి కొమరమ్మ గంగుల ఓదమ్మ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం పరిచారు ఆయన వెంట మాజీ సర్పంచ్ బైరం రమేష్ ఆవుల తిరుపతి ముస్కు శ్రీనివాస్ కుస సతీష్ గొడుగు సంపత్ బద్రి వీర ఓదెలు రామస్వామి ముష్కే రవి బండారి సంపత్ ముస్కు తిరుపతి గొడుగు సతీష్ తదితరులు పాల్గొన్నారు

## పొలాసలో గొర్రెలకు అమ్మ తల్లి పోచమ్మ టీకాలు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత గొర్రెల, మేకల షీప్ పా క్స్ గోట్ పా క్స్ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో బుధవారం రోజున 2179 గొర్రెలకు అమ్మ తల్లి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గొర్రెల కు అమ్మ తల్లి పోచమ్మ రాకుండా గొర్రెలను ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా వ్యాధినిరోధక టీకాలు ఇప్పించుకొని గొర్రెలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గొల్ల యాదవ రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ ఆఫీస్ సబార్డినేట్ అనిత గోపు బక్కన్న రాజయ్య గొల్ల యాదవ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

శోభయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి కేటీఆర్





**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు మార్కండేయ ఆలయం నుండి గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్, నేతన్న చౌరస్తా నుండి పెద్ద బజార్ మీదుగా మార్కండేయ వరకు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , మాజీ మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లల నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ శోభా యాత్రలో డిసిసి చైర్మన్ సంగీతం శ్రీనివాస్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ , మాజీ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ , టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, టిఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్, బాలయ్య, కాముని వనిత, పద్మశాలి సంఘం నాయకులు భక్తులు ప్రజలు, పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత

## ఎం వి ఐ రజిని

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించడం మన అందరి బాధ్యత అని ఎం వి ఐ రజిని అన్నారు. బుధవారం పట్టణంలోని ఇంగ్లీష్ యూనియన్,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎం వి ఐ రజిని ట్రాఫిక్ రూల్స్ ,రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం నిర్వహించారూ .ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలలో ఎక్కువగా యువత ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కుటుంబంలో తల్లిదండ్రులకు దుఃఖాన్ని మిగులుస్తున్నారని అన్నారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు రైడింగ్ చేయకూడదు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. 18 సంవత్సరాలు ఉన్నవారే బైక్ నడపాలి సూచించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థుల చేత రోడ్డు భద్రత తో ఉంటామని తల్లిదండ్రులతో అన్ని విషయాలు తెలుపుతామని ప్రతిజ్ఞ చేపించారు . ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ రమ్య సౌమ్య , పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శారీరక దృఢత్వం దేశభక్తి అలవర్చుకోవాలి

మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్






**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** విద్యార్థులు శారీరక దృఢత్వం, దేశభక్తి, క్రమశిక్షణ ,సంఘ సేవ అలవర్చు కోవాలని మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కోన గోవర్ధన్ తెలిపారు. పట్టణంలోని అక్షర హైస్కూల్లో బుధవారం భారత స్కౌట్ అండ్ గైడ్ ద్వితీయ బ్యాచ్ ప్రారంభోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సంఘసేవ, మంచి అలవాట్లతో కూడిన ట్రైనింగ్ అవసరమని పేర్కొన్నారు. సమాజంలో ఉత్తమ విద్యార్థులుగా మారడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనింగ్ చాలా అవసరం అన్నారు ఇలాంటి ట్రైనింగ్ అందిస్తున్న ఏకైక పాఠశాల అక్షర హైస్కూల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, పాఠశాల కరస్పాండెంట్ కొత్తూరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ గుండు ప్రవీణ్, కమిషనర్ వినోదిని, శిరీష, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో గ్రామ సమస్యలపై ప్రశ్నల వర్షం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండల కేంద్రం లో బుధవారం రోజున జరిగిన గ్రానసభలో గ్రామస్థుడు పొన్నం శ్రీనివాస్ పలు గ్రామ సమస్యలపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇందులో భాగంగా కరెంట్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్యం అత్యంత శోచనీయం. పొలం బాట కార్యక్రమం నిర్వహించకపోవడమే కాకుండా, త్రీఫేస్ కరెంట్ వైర్లు చేతికి అందే స్థాయిలో ఉండటంతో గత కొద్ది రోజుల క్రితం కరెంట్ షాక్ వల్ల రెండు రైతు కుటుంబాలు చిన్నభిన్నమయ్యాయన్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో కరెంట్ పోల్స్ వేయాలని పలుమార్లు చెప్పినా అధికారులు కనీస స్పందన ఇవ్వకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇక వీధి దీపాల విషయంలో ప్రజాధనం అప్పనంగా వృథా అవుతోంది. చిగురుమామిడి గ్రామ పంచాయతీ నుంచి దాదాపు 1,66,000 రూపాయలు కరెంట్ బిల్లుల రూపంలో చెల్లింపులు జరుగుతున్నాయి. అయితే మధ్యాహ్నం 12 గంటలైనా వీధి దీపాలు ఆర్పకపోవడం వల్ల ప్రజాధనం అనవసరంగా వృథా అవుతోందన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నో కుటుంబాలను ఆర్థిక దెబ్బ తీస్తున్న బెల్ట్ షాపులపై మాట నిలబెట్టుకోవాలని, ఊరి మధ్యలో ఉన్న వైన్ షాప్ దుకాణం ఊరి బయట ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సర్పంచ్ గారు మొదటి తీర్మానంలోనే బెల్ట్ షాపులను బంద్ చేస్తామని ప్రకటించడం హర్షణీయం. అయితే కొంత మంది వార్డు మెంబర్లు స్వయంగా బెల్ట్ షాపు నిర్వహించడం ప్రజాప్రతినిధి హోదాకు విరుద్ధం. వెంటనే గ్రామం లోని అన్ని బెల్ట్ షాపులను మూసివేయించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రోడ్డు వైపు నివాసాలు ఉన్న ప్రజలకు రాత్రిళ్ళు గ్రానైట్ లారీల వల్ల వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. గ్రామంలో గ్రానైట్ లారీలు హెవీ వెయిట్ (3-4)తో, ఓవర్ స్పీడ్‌లో దూసుకెళ్తూ రోడ్లను ధ్వంసం చేయడమే కాకుండా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ లారీలపై వెంటనే అడ్డుకట్ట వేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నాము అని అన్నారు. కనీసం రాబోయే గ్రామసభ నిర్వహణ వరకైనా ఈ సమస్యలు పరిష్కరించాలని పొన్నం శ్రీనివాస్ కోరారు.

## శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథం నేడు జిల్లాలోకి ప్రవేశం

శ్రీ సత్య సాయి సేవ సంస్థల జిల్లా అధ్యక్షులు వెలయేశ్వర్

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** శ్రీ సత్య సాయి బాబా శత వర్ష జన్మ దినోత్సవాలను పురస్కరించుకొని శ్రీ సత్యసాయి ప్రేమ వాహిని రథం అనంతపురం జిల్లా పుట్టపర్తి నుండి గత సంవత్సరం ఏప్రిల్ నెలలో బయలుదేరింది. ఈ ప్రేమ వాహిని రథం యావత్ భారతదేశం లో పర్యటిస్తూ మన తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ప్రవేశించిందని నేడు జగిత్యాల జిల్లాలోకి ప్రవేశిస్తుందని శ్రీ సత్యసాయి సేవా సంస్థల జగిత్యాల జిల్లా అధ్యక్షులు ర్యాగల్ల వెలయేశ్వర్ బుధవారం తెలిపారు. జగిత్యాల జిల్లాలోని బండలింగాపూర్, ఇబ్రహీంపట్నం, గోధూర్, మెట్ పల్లి లో రథయాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈనెల 24న కోరుట్ల, జాగిరి కొండాపూర్, తాటి పెల్లి, రాయికల్ మీదుగా జగిత్యాలలో భక్తులకు శ్రీ సత్యసాయి ప్రేమ వాహిని రథం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఇట్టి రథయాత్రలో జిల్లాలోని సత్యసాయి భక్తులు పాల్గొనాలని పేర్కొన్నారు.

## టి జి ఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



టిజీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ మెట్ పల్లి డిపో కార్మికులు, సిబ్బంది తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కు పోస్టు కార్డు ద్వారా బుధవారం రాసి పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ నాయకులు మాట్లాడుతూ మెట్ పల్లి డిపోలో వివిధ కేటగిరీలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని గవర్నర్ కు పంపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ నాయకులు సిబ్బంది వేణుగోపాల్, ప్రవీణ్, జి ఎస్ రావు, శ్రీనివాస్, రవీందర్, రాజు, నారాయణ, సంపత్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో సాయంత్రం సర్పంచ్ మల్లెత్తుల స్వరూప తిరుపతి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు 200 మంది పరీక్షలు చేయించుకున్నారు వారికి డాక్టర్ లోకేష్ చూసి మందులు ఉచితంగా ఇచ్చారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆసుపత్రి సిబ్బంది మనోజ్, రఘు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సారంపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం సారంపల్లిలో పలువురు లబ్ధిదారులకు 2,32,500 రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నిరుపేదలకు కొండంత అండగా మారిందని పేర్కొన్నారు.ప్రజారోగ్య పరిరక్షణే ప్రజా ప్రభుత్వం తొలి ప్రాధాన్యమని,అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా యువజన ఉపాధ్యక్షులు మునిగల రాజు,మానవ హక్కుల విభాగం అధ్యక్షుడు గుగిళ్ళ



భారత్,ఉపసర్పంచ్ వంశీ,వార్డు మెంబర్ ఖాదర్,గడ్డమీది శ్రీనివాస్,హనీఫ్,జింక ఆనందం,కువ ారస్వామి,అభిషేక్,అంజయ య్య,కిషన్,వినీష్,సంతోష్,కరుణాకర్,శ్రీనివాస్,గ్రామ నాయకులు ు పాల్గొన్నారు..

## మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎం.ఆర్.సి.లో బుధవారం తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలోసోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లంతకుంట ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ పోటీల్లో మొదటి కేటగిరి జెడ్పి మరియు ప్రభుత్వం ఉన్నత పాఠశాలల విభాగంలోప్రథమ బహుమతి స్వాతి జడ్.పి.హెచ్.ఎస్ పెద్ద లింగాపూర్,ద్వితీయ బహుమతి వర్షిని జడ్.పి.హెచ్.ఎస్ రేపాక,తృతీయ బహుమతి శ్రీవాణి జెడ్ పి హెచ్ ఎస్ గాలిపెల్లి కైవసం చేసుకున్నారు.రెండో కేటగిరి మోడల్ పాఠశాల మరియు రెసిడెన్షియల్ విభాగంలోమొదటి బహుమతి ఎన్ మహిత,ద్వితీయ బహుమతి హర్షిని, తృతీయ బహుమతి అఖిల,టి జి ఎం ఎస్ రహీం ఖాన్ పేట విద్యార్థులు గెలుపొందారు.



విద్యార్థిని,విద్యార్థులకు ఎంఈఓ చెప్యాల శ్రీనివాస్ గౌడ్ మరియు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బోయిని తిరుపతి మరియు సోషల్ సోషల్ టీచర్స్ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనశక్తి పేరుతో బెదిరింపులకు గురిచేస్తు డబ్బులు వసూలు చేసే ముఠా సభ్యుడు అరెస్ట్,

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..సిరిసిల్ల పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి నాగేంద్ర చారి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు గురి చేస్తున్న నలుగురు నింధితులను తోకల శ్రీకాంత్, దాసరి తిరుపతి,వంజరి సురేందర్ !! విశ్వనాథ్ !! బాదం సూర్య ప్రకాష్ రెడ్డి,పయ్యావుల గోవర్ధన్) లను ఈనెల 07 వతేదీన అరెస్ట్ చేసి 9 పిస్టల్ స్వాధీనం చేసుకొని రిమాండ్ చేయడం జరిగింది అన్నారు.ఈ కేసు దర్యాప్తులో భాగంగా నిజామాబాద్ జిల్లా ఆర్మూడ్ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన సుధాపల్లి సుధాకర్ ఛ/ꠤ బాజన్న,ముస్తాబద్ మండలం రామలక్ష్మణపల్లి గ్రామానికి చెందిన బోయిని దేవరాజు ఛ/ꠤ అగయ్య,నల్లగోండ జిల్లా ఛ/ꠤ ఉట్కూర్ ꠤ శాలి గౌరారం మండలం కు చెందిన దుబ్బ మధు ఛ/ꠤ అంజయ్య అను వారు పై నలుగురు నిందుతులతో సంబంధం పెట్టుకొని జనశక్తి పేరుతో డబ్బున్న వ్యక్తులను బెదిరింపుల గురి చేసి డబ్బులు వసూలు చేయడం,రియల్ ఎస్టేట్, భూమి వివాదంలో జోక్యం చేసుకొని వారిని బెదిరించడం ద్వారా డబ్బులు అధికంగా సంపాదించవచ్చని ప్లాన్ వేసుకోగా సూడపెల్లి సుధాకర్,బోయిని దేవరాజు



ను ఈనెల 09 తేదీన అదుపులోకి తీసుకిని రిమాండ్ చేయడం జరిగిందని,దుబ్బా మధును ముస్తాబద్ మండలం రామలక్ష్మణపల్లి గ్రామంలో బుధవారం ఉదయం అదుపులోకి తీసుకొని అతని వద్ద ఒక కంట్రిమేడ్ పిస్టోల్,ఒక ఎక్స్ట్రా మ్యాక్జిన్, 08 రౌండ్లు స్వాధీనం చేసుకుని రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.ప్రజలను బెదిరించడం, అక్రమ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా డిఎస్పీ హెచ్చరించారు.డిఎస్పీ వెంట సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, తంగలపల్లి ఎస్.ఐ ఉపేంద్రచారి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ కోర్టుకు మట్టి చదును చేయించిన ఉపసర్పంచ్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని మూడవ వార్డులో కబడ్డీ కోర్టు ఏర్పాటు కోసం గంగాధర క్షేత్ర వ్యవస్థాపకులు దామోదర శర్మ జ్ఞాపకార్థం,ఉప సర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ బుధవారం మట్టి కుప్పలను వేసి చదును చేయించారు.యువకులు కబడ్డీ కోర్టును ఏర్పాటు చేయాలని రాజు శర్మకు విన్నవించగా,వెంటనే ఆయన తన సొంత ఖర్చులతో చదును చేయించారు.ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు మామిడి సుశీల,మామిడి రాజు, అంగన్ వాడి టీచర్ బైరి అరుణ,నార్ల దినేష్,మామిడి అనిల్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

గంభీరావుపేట, ప్రభాతవార్త



:నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను బుధవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. గంభీరావుపేట మండల పరిధిలోని మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా గంభీరావుపేట కు చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు, మండల పరిధిలోని లక్ష్మీ ్మపురం తండాకు చెందిన ఒక ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసినట్లు వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

# సిరిసిల్ల వార్త



## సీఎంఆర్ఎఫ్ పేదలకు కొండంత అండ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండలం రామన్న పల్లె గ్రామంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు కొండంత అండగా మారిందని పేర్కొన్నారు.ప్రజారోగ్య పరిరక్షణే ప్రజా ప్రభుత్వం తొలి ప్రాధాన్యమని,అనారోగ్యంతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు సీఎంఆర్ తోడ్పాటు అవుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను అందించామనీ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు యాదవ్,సురేష్,మేడదుల శ్రీనివాస్, ఆత్మకూరు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

.సర్పంచ్ పరుశురాములు


.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ బాలసాని పరశురాములు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలసాని పరుశురాములు, ఉప సర్పంచ్ ఇమామ్,వార్డు మెంబర్ లు రాచర్ల రేవతి,సోమా బాల లక్ష్మి ్మ,సయ్యద్ బాబా,పీల్డ్ అసిస్టెంట్ రమేష్,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.బుధవారం మానేరు వాగు నుంచి తీసుకొచ్చిన నది జలాలతో మార్కండేయ ఆలయంలో జలాభిషేకం చేశారు.అనంతరం మహాశత కుంభాభిషేకం,మార్కండేయ స్వామి యజ్ఞం,రుద్ర హోమం,మహా మంత్రపుష్పం, బిల్వార్చన,అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు,సంఘ సభ్యులు,మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతతోనే నేరాల నియంత్రణ సాధ్యం : ఎమ్మెల్యే





జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ బాలపల్లి గ్రామంలో దాతల సహకారంతో గ్రామంలో ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించి సి సి కెమెరాల దాతలను శాలువాతో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సాంకేతికత ను గ్రామాల్లో ఉపయోగించి దాతల సహకారంతో రెండు లక్షల రూపాయల విలువగల సిసి కెమెరాలు ఏర్పాటు అభినందించదగ్గ విషయమని సిసి కెమెరాల ఏర్పాటు తో పాటు వాటి నిర్వహణ చాలా ముఖ్యమని అన్నారు.నేరాల నియంత్రణ గ్రామంలో కొత్త వ్యక్తుల రాకపోకలు చిత్రించి అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడానికి ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో కొత్త గ్రామ పంచాయతీ,అంగన్‌వాడీ భవనాలకు భూమిపూజ ఇప్పటికే జరిగిందని భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ భవనాల కోసం తగిన స్థలాన్ని సేకరించి,మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,సర్పంచ్ ఉప సర్పంచ్ లు రెడ్డి రత్న,గుంటి రవి,పోరండ్ల సర్పంచ్ ఉప సర్పంచ్ నక్క హరీష్,మల్లేశం గౌడ్,మాజీ ఉప సర్పంచ్ గంగారెడ్డి,నాయకులు పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి,కడ మహేష్ సత్యనారాయణ కొండ శ్రీనివాస్,నారాయణ,తోట గంగరాజం,శశి కుమార్ భూమారెడ్డి రవి,గంగాధర్ గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో శ్రీ చైతన్య విద్యార్థులచే పట్టణ పోలీసులుఅరేవ్ అలైవ్ కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యార్థుల చేత ట్రాఫిక్ అవగాహన గురించి వాహన దారులకు తెలియజేశారు.హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించిన వారికి ప్రశంస పూర్వకంగా... అలాగే ధరించని వారికి హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలి అని తెలియజేస్తూ గులాబీ పుష్పాలను అందజేశారు..ఈ సందర్భంగా పట్టణ ఎస్సై సుప్రియ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ మరియు



హెల్మెట్ ధరించాలని అన్నారు. విద్యార్థుల చేత ఈ కార్యక్రమం నిర్వహించడం వలన వారికి ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలుగుతుందని అన్నారు.. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కూడా వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించేలా చేయాలని అన్నారుఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యార్థులను ప్రశంసించారు.

# మంచినీటి బావి శుద్ధికరణ

**-ప్రజలకు శుద్ధమైన తాగునీటి అందజేతకు కృషి**

**-కమనూర్ సర్పంచ్ శ్రీనివాస్**

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కమునూర్ గ్రామం లో ప్రజలకు శుద్ధమైన మంచినీరు అందించాలని ఉద్దేశంతో పారిశుద్ధ్య పనులకు అధిక ప్రాముఖ్యతనిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్. ప్రజలకు నిత్యం తాగునీరు అందించే మంచినీటి బావి చాలా రోజులుగా చెట్లు పొదలతో కలుషితంగా మారుతుందని పరిస్థితిని గమనించి వెంటనే చుట్టూ ఉన్న పొదలను తొలగించి నీటి శుద్ధికరణకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి నిత్యం కృషి చేస్తున్నానని గ్రామ పారిశుద్ధ్యానికి అధిక ప్రాముఖ్యత ఇస్తున్నట్టు తెలిపారు. ప్రజలకు శుద్ధమైన మంచినీరు అందించడమే తన ధ్యేయమని తెలిపారు. గ్రామ అభివృద్ధి పనులకు నిత్యం శ్రీకారం చుడుతున్నానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

# వైభవంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**-స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు**

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో బుధవారం ఉదయం వైభవంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలను నిర్వహించి పలు పుష్పాలతో స్వామివారిని చక్కగా అలంకరించి మంగళహారతులను సమర్పించారు. ఈ పూజాక్రతులను ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ నిర్వహించారు. విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, బోగ రాజు, మానపురి మహేష్, కొక్కుల ప్రభాకర్, మంచాల జమున, మ్యాన శబరి, సాంబారి కళావతి, వేముల శంకర్, కస్తూరి నరేష్, కొప్పు సందీప్, కార్యవర్గం సభ్యులు భక్తులు ప్రముఖులు పాల్గొన్నారు

# వృద్ధులను వేదిస్తే చట్టపరమైన చర్యలు

**-సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్**

జగిత్యాల టౌన్ ప్రభా త వార్త:

వయోవృద్ధులను వేదిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సేవల ప్రత్యేక సావనీర్ ను, 2026డైరీని అందజేసిన సీనియర్ సిటిజెన్స్ పై జరుగుతున్న వేధింపులను వివరించారు. సి. ఐ. మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులను వేధింపులకు గురి చేసే వారిపై పోలీస్ శాఖ పరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ తహసీల్దార్ హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, సంయుక్త కార్యదర్శి నాయిని సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## జిల్లా కవులకు విజయవాడలో సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజయవాడలో జరిగిన తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోదావరి సోషల్ అండ్ కల్చరర్ అసోసియేషన్ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో జగిత్యాల జిల్లాకి చెందిన రచయితలను, రచయిత్రిని ఘనంగా సన్మానించి, అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారంతో సత్కరించటం జరిగింది.రచయిత్రి విజయలక్ష్మి మార. రచయితలు వోడెల. గంగాధర్, ఎర్రోజుల. రాజమోళి, సంద. రాజేందర్ లను శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు, సి. ఇ. ఓ. కత్తిమండ. ప్రతాప్ గారు, పలువురు సాహితీ వేత్తలు సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో శ్రీ శ్రీ కళావేదిక ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఉన్న కవులు, కళాకారులు దేశ, విదేశాల్లో ఉన్న వారిని గుర్తించి,వారి రచనలను ప్రోత్సహించడం, పాఠకులకు మంచి సాహిత్యాన్ని అందించడమే ముఖ్య ధ్యేయమని తెలిపారు. దీని వల్లనే సాహిత్యం మరింత ముందుకు వెళుతున్నదని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం,కార్యదర్శి ప్రతాప్, పలువురు ప్రముఖులు,పలు రాష్ట్రాల కవులు,రచయితలు సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

## రెండవ రోజుకి చేరిన భాగవత సప్తాహం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో, భాగవత సప్తాహ ప్రవచన కర్త, అభినవ శుక, భాగవత భాస్కర, బిరుదాంకితులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ గారిచే, శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞానయజ్ఞం బుధవారంతో 2వ రోజుకు చేరింది. ఆచార్యులు భాస్కరశర్మ శివ మహా పురాణంలోని, శ్రీ భక్త మార్కండేయుని జననం, మార్కండేయుడు మహాశివుని వరం వల్ల చిరంజీవిగా ఎలా అయ్యాడో, మరియు నైమిశారణ్యంలోని గోమతి తీరం వైశిష్టతను చక్కగా వివరించారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలో కూడా సత్యం విడవకూడదని అసత్యం పలకకూడదని చక్కని ఉపమానాలతో గురూజీ వివరిస్తుంటే శ్రోతలు నిస్వేష్టులైనడం కనిపించింది. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మహా అన్న ప్రసాదం అందించారు. అన్న ప్రసాద సేవలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్,బట్టు రాజేందర్ ఆధ్వర్యంలో 45 మంది సత్యసాయి సేవా సమితి సభ్యులు సేవలందించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గుంటి జగదీశ్వర్, కార్యక్రమ నిర్వాహకులు నరేందుల అమర్, వుటూరి భాస్కర్, వుటూరి లక్ష్మీ నరసింహారావు, వుటూరి వేణుగోపాల్, కొత్తపెల్లి శ్రీనివాస్, ఊటూరి శ్రీనివాస్, ఊటురి ప్రసాద్, ఊటూరి మహేష్, ఊటూరి నాగభూషణం, ఊటూరి హరీష్, తవుటు రామచంద్రం, భక్తులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు పొడిగింపు

**జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:**రాష్ట్రం లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ, జనరల్ గురుకులాల లో 5వ తరగతి ప్రవేశ పరీక్షతో పాటు, 6 నుండి 9వ తరగతుల వరకు బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కొరకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష గడువు తేదీ ఈ నెల 25 వరకు పొడగించినట్లు, మహాత్మజ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ విద్యాలయాల, జగిత్యాల డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ జి. స్వప్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఇదివరకే అప్లై చేసిన అభ్యర్థులు, వారి దరఖాస్తులలో ఉన్న పొరపాటులను ఈ నెల 21నుండి 25 లోగా సరిదిద్దుకోవడానికి అవకాశమున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కరీంనగర్ వార్త

## శౌర్యఖి ఇండోర్ గేమ్స్ హాల్‌ను ప్రారంభించిన సిపి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

పోలీస్ అధికారులు , సిబ్బంది సంక్షేమంలో భాగంగా మానసిక ఉల్లాసం కోసం పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన ఖిశౌర్యఖి ఇండోర్ గేమ్స్ హాల్‌ను బుధవారం సీపీ గౌష్ ఆలం అధికారికంగా ప్రారంభించారు.కమిషనరేట్ లోని అస్త్ర కన్వెన్షన్ హాలు పక్కన గతంలో వాడుకలో లేక, అచేతనంగా ఉన్న పాత యూనిట్ హాస్పిటల్ భవనాన్ని సీపీ ప్రత్యేక చొరవతో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దారు. దీనికి ఖిశౌర్య ఇండోర్ గేమ్స్ హాల్‌ఖి అని నామకరణం చేసి, సిబ్బందికి అన్ని రకాల క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా పునర్నిర్మించారు.ఈ క్రీడా వేదికలో అధికారులు, సిబ్బంది కోసం టేబుల్ టెన్నిస్ , స్నూకర్స్, క్యారం బోర్డ్స్,మసాజ్ చైర్ (విశ్రాంతి కోసం), టీవీ హాల్ ఏర్పాటు చేసారు.

**ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..** ఈ ఇండోర్ గేమ్స్ హాల్ హోమ్ గార్డ్ స్థాయి నుండి కమిషనర్ వరకు అందరికీ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. నిరంతరం విధులతో బిజీగా ఉండే పోలీసులు తమ మానసిక ఒత్తిడిని దూరం చేసుకునేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, తద్వారా వారు మరింత ఉత్సాహంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించగలరని ఆయన అభిప్రాయపడ్డారు.పోలీసుల ఆరోగ్యం , మానసిక ఉల్లాసంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఈ హాల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినందుకు కమిషనరేట్ సిబ్బంది సీపీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీంరావు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు , కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.





## సేవలకు సత్కారంఎన్‌సిసి క్యాడెట్‌లకు ప్రశంసా పత్రాలు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ట్రాఫిక్ విధుల్లో అత్యంత సమర్థవంతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించిన ఎన్‌సిసి క్యాడెట్ల సేవలను గుర్తించి, వారిని సిపి గౌష్ ఆలం అభినందించారు. బుధవారం కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలునందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో క్యాడెట్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఎన్నికల వంటి కీలక సమయాల్లో పోలీసు శాఖకు అండగా నిలిచి, శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్‌సిసి క్యాడెట్లు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. వారిలోని సేవా దృక్పథం, సమయపాలన అభినందనీయమని పేర్కొన్నారు. క్యాడెట్లను సమన్వయం చేస్తూ పోలీసు శాఖకు పూర్తి సహకారాన్ని అందించిన ఎన్‌సిసి అధికారులను సీపీ శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలు, నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా భవిష్యత్తులో కూడా ఎన్‌సిసి క్యాడెట్ల సేవలను వినియోగించుకుంటామని సీపీ వెల్లడించారు. సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావడం వల్ల వారికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీంరావు, కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ కృష్ణ, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్, మేజర్ రవీంద్ర బాబు ఇతర పోలీస్ అధికారులు, ఎన్‌సిసి ప్రతినిధులు పాల్గొన్నారు.





## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత...

### డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పెద్ది పురుషోత్తం

### జెండా ఊపి సైకిల్ ర్యాలీ ని ప్రారంభించిన...డిటీసీ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ బైక్, సైకిల్ ర్యాలీ బుధవారం నిర్వహించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా 21వ రోజు రవాణా శాఖ కార్యాలయం నుండి తిమ్మాపూర్ స్టేజి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పెద్ది పురుషోత్తం, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాయు కాలుష్యాన్ని తగ్గించడం, ఇంధన పొదుపు అవసరాన్ని ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా సైకిళ్లు, ఎలక్ట్రిక్ బైక్లతో అవగాహన ర్యాలీని నిర్వహించినట్లు చెప్పారు. పర్యావరణానికి హాని కలిగించని వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. "హరిత భవిష్యత్తుకు పచ్చని ప్రయాణం", "కాలుష్యం లేని ప్రయాణమే మన లక్ష్యం", "సైకిల్ తొక్కండి – ఆరోగ్యం పొందండి" వంటి నినాదాలు చేశారు. సైకిళ్లు, ఎలక్ట్రిక్ వాహనాలు ఖర్చు తక్కువగా ఉండటంతో పాటు ఆరోగ్యానికి, పర్యావరణానికి మేలు చేస్తాయని అన్నారు. ప్రజలు పర్యావరణ హిత వాహనాల వైపు మొగ్గు చూపి సురక్షితమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు స్రవంతి హరిత యాదవ్, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## గోడ పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే....

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

మండల కేంద్రం లోని తెలంగాణ మైనారిటీ పాఠశాల, కళాశాల మానకొండూర్ బాయ్స్ 1 లో 2026 27 విద్య సంవత్సరమునకు అడ్మిషన్లకు సంబంధించిన గోడ పత్రికను మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భగా మ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ విద్య అనేది మానవ జీవితంలో ఒక దీపం వంటిది. ఇది అజ్ఞానాన్ని పారద్రోలి, జ్ఞానాన్ని ప్రసాదించి, వ్యక్తిని సంపూర్ణంగా తీర్చిదిద్దుతుంది. విద్య ద్వారానే ఒక వ్యక్తి తన జీవిత లక్ష్యాలను చేరుకోవడమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా మారగలడని, విద్య మనలోని సృజనాత్మకతను ప్రోత్సహించి, కొత్త ఆలోచనలను అన్వేషించడంలో సహాయపడుతుంది. ఇది దేశాన్ని ముందుకు నడిపించే ఆవిష్కరణలకు దారితీస్తుందని తెలిపారు. ఆలాగే ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. మైనారిటీలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మైనారిటీల సామాజిక ఆర్థికాభివృద్ధి, విద్యాపరమైన పురోగతి ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. మైనారిటీలందరు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ తాజోద్దీన్, మానకొండూర్ మైనారిటీ నాయకులు ఇర్ఫాన్ మొహియుద్దీన్, కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రహెమాన్, మహాత్మనగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, మైనారిటీ గురుకులాల ఆర్.ఎల్.సి జి.విమలరెడ్డి, విజిలెన్స్ అధికారులు మహమ్మద్ అక్రమ్ పాషా, మహమ్మద్ ఇంతియాజ్ అలీ, ప్రిన్సిపాళ్లు డాక్టర్. పిడిశెట్టి సంపత్, కుమారస్వామి, మోనిక సోనీ, సరితా, అకాడమిక్ కో ఆర్డినేటర్ , మొహమ్మద్ మీరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ లో ఘనంగా లిటిల్ లెజెండ్స్ లీగ్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని, వివిధ క్రీడల పట్ల కలిగేటువంటి లాభాలను వారికి సమగ్రంగా తెలియజేయవలసిన అవసరం చాలా ఉందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో (ప్రైమరీ క్యాంపస్) నిర్వహించినటువంటి లిటిల్ లెజెండ్స్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ క్రీడల పట్ల ఆసక్తి తగ్గడం లేదన్నారు. విద్యార్థులకు వివిధ క్రీడల పట్ల అవగాహన కలిగి ఉండడంతో వారు ఎంపిక చేసుకునేందుకు సులభంగా ఉంటుందన్నారు. వార్షిక ప్రణాళికల భాగంగా పాఠశాలలో విద్యార్థులకు అద్భుతమైన క్రీడ పోటీలను నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు.అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి ప్రత్యేకంగా నిర్వహించినటువంటి వేడుకలలో బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

గల్లి గల్లిలో పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఢిల్లీలో ఉన్న బిజెపి గల్లీలో పనిచేయదని, వారికి ఓటు వేసినా వృధా అవుతుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 13 డివిజన్ సప్తగిరి కాలనీ లోని మార్కండేయ నగర్లో మార్కండేయ జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.గల్లి గల్లిలో ఏ అభివృద్ధి పని చేయాలన్న కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఢిల్లీలో ఉన్న బిజెపికి కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటు వేస్తే వృధానేనని మండిపడ్డారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 13వ డివిజన్లో పద్మశాలి కులస్తులు ఎక్కువగా ఉన్నందున ఆ సామాజిక వర్గానికే టికెట్ కేటాయిస్తే బాగుంటుందనే భావనతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కరీంనగర్లో అభివృద్ధి పనులు కాంగ్రెస్ సారథ్యంలోనే జరుగుతాయని, ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని దీవించాలని పిలుపునిచ్చారు. పదేండ్ల కాలం అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు అభివృద్ధిని మరిచి అవినీతి, అక్రమాలు, దోపిడీలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కుల సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల సంక్షేమానికి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయి..

### మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి.. సీఈవో మూగ జయశ్రీ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారుల సమగ్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా కృషి చేస్తున్నాయని ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక సహకారాన్ని అందిపుచ్చుకుని మత్స్యకారులు ఆర్థికంగా మరింత ఎదగాలని ప్రకృతి పర్యావరణ సంస్థ సిఈవో మూగ జయశ్రీ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ రైతువేదిక ప్రాంగణంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు చెందిన గంగపుత్రులు, ముదిరాజ్‌లు 300మందికిపైగా మత్స్యకార్మిక మహిళలు, పురుషులు హాజరైయ్యారు. మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షులు గొడుగు సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైద్రాబాద్ నుండి విచ్చేసిన జయశ్రీ మాట్లాడుతూ ప్రతియేట ఒకసారి మత్స్య సహాకార సంఘం సభ్యులు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించుకోవడం అనావాయితీ అన్నారు. ఈ సందర్భంగా మత్స్యసహాకార సంఘంలో 501మంది సంఘ సభ్యులు ఉన్నారని, వారు భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రామలపై దృష్టి సారించి రాష్ట్ర, జిల్లా మత్స్యసహాకార సొసైటిలు ఇచ్చే సూచనలు, సలహాలు తీసుకుని సమాకాలిన పరిస్థితులకు అనుగుణంగా చేపల పెంపకాన్ని మార్కెటింగ్ విధానాన్ని కోల్డ్ స్టోరేజ్ విధానాన్ని అలవర్చుకోవాలని ఆమె విజ్ఞప్తి చేసారు. కేంద్ర ప్రభుత్వం ఎస్ఎఫ్ఎసి సహాకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో మత్స్యసహాకార ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సహాకార సంఘం ద్వారా ప్రతిసభ్యుడు సంఘంలో వాటాధనానికి సమానంగా కేంద్ర ప్రభుత్వం మిగత సొమ్మును జమచేస్తుందన్నారు. మత్స్యకారులు ఆర్థిక అబివృద్ధి సాధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ సహాకారంతో ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తి సంఘాలను మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ విధానాల ద్వారా మధ్య దళారి వ్యవస్థను నియంత్రించవచ్చునన్నారు. స్వయంగా మత్స్యకారులే చెరువులు, కుంటలు, వాగులలో చేపల పెంపకాన్ని స్వయంగా వారే ప్రభుత్వ సహాకారంతో చేపల పెంపకం చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్‌లకు ఇవ్వడం వల్ల మత్స్యకారులు నష్టపోతున్నారని సిఈవో జయశ్రీ ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు రాయితీలు ఇస్తున్న అంశాలను ఆమె వివరించారు. వ్యవసాయ చేపల ఉత్పత్తులకై మార్కెటింగ్ సౌకర్యం నాణ్యమైన విత్తనాలు, ఎరువుల చేపల నిల్వలకు, ప్రత్యేక శీతలీకరణ వంటి సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ మత్స్యకార సంఘాల ప్రాజెక్టు ఇంచార్జి పి వినోద్, సంఘం చైర్మన్ గొడుగు సమ్మయ్య, సంఘం డైరెక్టర్లు గొడుగు తిరుపతి, రాజు, భాస్కర్, ఈర్ల ప్రవీణ్, అయిలయ్య, రాజేందర్, పిట్టల రమేష్, పిట్టల రోజారాణి, తిరుపతిలతో పాటు చెల్పూర్, కనుకులగిద్దె, పాపక్కపల్లి, ఇప్పల్ నర్సింగాపూర్, కందుగుల, బోర్నపల్లి, జూపాక, వావిలాల, రాంపూర్, పొతిరెడ్డిపేట, జమ్మికుంట, వీణవంక గ్రామాల మత్స్యసహాకార సంఘాల అధ్యక్షులు అల్ల రమేష్, గంట శ్రీనివాస్, పంజ రమేష్, నర్సన్న, చంద్రమౌలి, గువ్వల రవిలతో పాటు మూడు వందల మంది మత్స్యకారులు పాల్గొన్నారు.




## ఇంచార్జి ఎంపీవోగా ఎండీ ఖాజా మొయినుద్దీన్



**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండల పరిషత్ లో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎండీ ఖాజా మొయినుద్దీన్ కు మండల పంచాయతీ (ఎంపీవో)అధికారి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు అందినట్లు తెలిసింది. అయితే ఇక్కడకు మానకొండూర్ మండలం నుండి ఎంపీవో గా డిప్యుటేషన్ పై వచ్చిన బి కిరణ్ కుమార్ అధిక రక్త పోటు అనారోగ్య కారణాల వలన 60 రోజుల పాటు లీవ్ లో వెళ్లినందున ఎంపీవో ఇంచార్జి గా ఖాజా మొయినుద్దీన్ వ్యవహరించనున్నట్లు మండల పరిషత్ శాఖ ద్వారా తెలిసింది.

# హుజూరాబాద్ వార్త



## 2026 సం॥లో ఫిబ్రవరి 5నుండి శుభ ముహుర్తాలు.. ఇవే..

### వేద పండితుడు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

దేశంలో.. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు పెళ్లి ముహుర్తాల కోసం గృహప్రవేశాల కోసం, గృహ నిర్మాణ పనుల కోసం, ఉపనయనాల కోసం అనేక వ్రతాలు, నోములు జరుపుకునేందుకు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ప్రముఖ వేద పండితులు ఉదయమర్రి కృష్ణామూర్తి శర్మను ప్రభాతవార్త శుభముహుర్తాల కోసం ప్రశ్నించగా 2026లో శుభముహుర్తాలు ఇవే నంటూ ఆయన వెల్లడించారు. మాగమాసం ఫిబ్రవరి 5వ తేది, 6వ తేది, 8వ తేది, 19వ తేది, 20వ తేది, 21వ తేది, 24వ తేది, 25వ తేది, 26వ తేది వరకు మార్చి నెలలో 1, 3, 4, 7, 8, 9, 11, 12 వరకు ఎప్రిల్ మాసంలో 15, 20, 21, 25, 26, 27, 28, 29 వరు మే మాసంలో 1, 3, 5, 6, 7, 8, 13, 14వరకు జూన్ మాసంలో 21, 22, 23, 24, 25, 26, 27, 29వరకు జూలై మాసంలో 1, 6, 7, 11 వరకు ఆగష్టు మాసం 1 నుండి ఆక్టోబర్ వరకు చాతుర్మాస్యం, శూన్యమాసం కావడం వల్ల ఎలాంటి శుభముహుర్తాలు ఆ మూడు మాసాల పాటు లేవని కృష్ణమూర్తి శర్మ తెలిపారు. నవంబర్ నెలలో 21, 24, 25, 26 వరకు డిసెంబర్ నెలలో 2, 3, 4, 5, 6,



11, 12తేదిలలో శుభముహుర్తాలు ఉన్నాయని కృష్ణమూర్తి శర్మ వెల్లడించారు. ఫిబ్రవరి 5వ తేది నుండే శుభముహుర్తాలు మొదలవుతాయని ఇప్పటికే వేద పండితులు ఫిబ్రవరి 5 నుండే పెళ్లిళ్ల శుభముహుర్తాలు ఖరారు చేసారని ఎవరికి సందేహాలు అక్కర్లేదని శుభకార్యక్రమాలు సంతోషంగా జరుపుకోవచ్చని కృష్ణమూర్తి శర్మ సంతోషంగా వెల్లడించారు.

# జెండాలు మోసినోళ్లు.. జై కొట్టినోళ్లు.. బ్యాక్ బెంచ్‌కు సైడ్ అయిపోతున్నారు..

### ఆర్థిక బలం... అంగబలం.. ఉన్నోళ్లకే.. భిఫాంలు ఇవ్వడానికి.. పార్టీలు పెద్దపీటవేస్తున్నాయి..

### మనీ ఉన్నోళ్లకే ప్రాధాన్యం

### గెలుపు గుర్రాల కోసం వేట

### నేతలకు తలనొప్పిగా మారిన అభ్యర్థుల ఎంపిక

### మరోసారి వేడెక్కిన రాజకీయం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

రాజు ఎక్కిన పల్లకి కాదోయ్... అది మోసిన బోయలేవరు..? అన్నాడు ఒక మహాకవి. తాజ్‌మహాల్.. నిర్మాణానికి రాళ్లు ఎత్తిన కూలీలేవరు..? అన్నాడు మరోకవి. ఇక్కడ ప్రజాసామ్యబద్దంగా జరిగే ఎన్నికలలో దేశంలో, రాష్ట్రంలో ఎన్నో రాజకీయ జాతీయ, ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ఇక్కడ ఏ రాజకీయ పార్టీకైన.. ఆది, పునాది ఆ పార్టీలకు కార్యకర్తలే మొదటి ఆశదీపాలు. ఆ తర్వాతనే ప్రథమ, శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నేతలు ఉంటారు. రాను రాను రాజకీయ పార్టీలు వారి పార్టీకి ఏళ్ల తరబడి జెండాలు మోసినవారు.. అవసరమైన ప్రతిసారి జైజైలు కొట్టినవారు.. ఆ పార్టీ కోసం వారి కుటుంబాలను సైతం లెక్కచేయకుండా పార్టీల కోసం ప్రాణాలిచ్చిన కార్యకర్తలు.. ఎందరో.. ఎందరెందరో..

మున్సిపల్ ఎన్నికల సమరం రోజురోజుకూ రసవత్తరంగా మారుతోంది. అధికార, ప్రతిపక్షాల మధ్య పోరు ఒక్క ఎత్తయితే, టికెట్ ఆశావహుల మధ్య అంతర్గత పోటీ మరో ఎత్తుగా మారింది. మనీ ఉన్నోళ్లకే ప్రాధాన్యత అన్న విమర్శలు బలంగా వినిపిస్తుండగా, ఎన్నికల ఖర్చుకు వెనకాడని అభ్యర్థులు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పలు మున్సిపాలిటీల్లో పరిస్థితి త్రిముఖ పోటీకి దారి తీస్తోంది. అధికార పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్షం, స్వతంత్రులు లేదా స్థానిక ప్రభావశీలులు బరిలో దిగే అవకాశం కనిపిస్తోంది. దీంతో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ప్రతి వార్డులోనూ గెలుపు గుర్రం ఎవరు? అన్న చర్చ జోరుగా సాగుతోంది.టికెట్ల ఎంపిక నేతలకు పెద్ద తలనొప్పిగా మారింది. ఒకవైపు ఆర్థికంగా బలమైన వారు, మరోవైపు ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకులుఇద్దరిలో ఎవరిని ఎంపిక చేయాలన్న విషయంలో పార్టీ పెద్దలు సందిగ్ధంలో పడ్డారు. కొన్ని చోట్ల టికెట్ రాకపోతే రెబల్స్‌గా బరిలో దిగుతామంటూ ఆశావహులు బహిరంగంగానే హెచ్చరికలు చేస్తున్నారు.

రాజకీయ పార్టీల మనుగడ కోసం జెండాలు కట్టేది వారే.. జైజైలు కొట్టేదివారే అయినప్పటికి రాను రాను రాజకీయ పార్టీల ఎన్నికలు గ్రామపంచాయితీ వార్డు మెంబర్ మొదలుకుని, ఎమ్మెల్యే, పార్లమెంట్ సభ్యుని వరకు అన్ని ఎన్నికలు పైసామే పరమాత్మ అన్న నానుడిగా.. రాజకీయ పార్టీల అధిష్టానాలు ఎన్నికలలో పోటీ చేయడానికి ఆ రాజకీయ పార్టీలో 20ఏళ్లు మొదలుకుని 25 ఏళ్ల వరకు ఎన్ని త్యాగాలు చేసిన తీర ఎన్నికల సమయంలో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి భిఫాంలు అడుగుతే.. బ్యాంక్ బ్యాలెన్స్ ఎంత ఉంది..? ఎంత మేరకు ఖర్చు పెట్టగలవు.. అంటూ రాజకీయ పార్టీల అధినేతలు కార్యకర్తలపై ప్రశ్నలవర్షం కురిపిస్తుండడంతో.. పాపం.. అయ్యోపాపం.. పార్టీకి చేసిన సేవలు ఎన్నికలు వచ్చేసరికి కనుమరుగైపోతున్నాయి. రేపు జరుగనున్న కార్పోరేషన్, మున్సిపల్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీల అధిష్టానాలు, దానికి అధినాయకులుగా చలామణి అవుతున్న నాయకులు వారి వారి పార్టీల గెలుపే లక్ష్యంగా.. సమాజంలో డబ్బున్న సంపన్నులను.. రియలేస్టేట్ వ్యాపారులను, బిల్డర్‌లను డబ్బులు సొమ్ముచేసుకునే పైరవీకారులకు ఆయా రాజకీయ పార్టీల కండువాలు కప్పుతుండడంతో ఏళ్ల తరబడి నమ్ముకున్న రాజకీయ పార్టీల కోసం జెండాలు మోసిన. జై కొట్టిన తమ్ముళ్లు.. నిరాశ, నిస్పృహాలకు లోనవుతూ నిన్న గాక, మొన్న వాళ్ల కళ్లముందు పార్టీలోకి వచ్చిన వారికి పార్టీల భిఫాం ఇవ్వడానికి రాజకీయ పార్టీలు సిద్దపడుతుంటే.. ఆ పార్టీల కోసం ఆ నేతలు గెలుపు కోసం ఏళ్ల తరబడి వారి జీవితాలను అతలాకుతలమై ప్రస్తుత రాజకీయ పార్టీల, నాయకుల ఎత్తుగడలకు కార్యకర్తలు నేతల బలిపశువులవుతూ, ఆయా పార్టీల కార్యకర్తలు బ్యాక్ బెంచ్‌కు సైడ్ అయిపోతున్నారు. కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట రెండు పెద్ద మున్సిపాలిటీలలో ఏళ్ల తరబడి తెలంగాణ రాష్ట్రానికి ముందు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావించిన తర్వాత రాజకీయ పార్టీలలో ఆ నేతలు చెప్పిన పనులు చేస్తూ జెండాలు మోస్తు.. అవసరమైన ప్రతిచోట జేజేలు కొడుతూ, వారి కుటుంబాల భవితవ్యాలను పార్టీల కోసం కాలరాసుకున్న కార్యకర్తలు ఈరోజు ఆ నేతల ముందు

పిల్లాకూనల్లా.. అడుగులు వేస్తూ చేతులు కట్టి బిఫాంలు ఆశిస్తే.. నిన్న, మొన్నటిదాక రాజకీయ పార్టీల నేతలు నీ వార్డుకు నువ్వే కౌన్సిలర్.. నీ మున్సిపాలిటీలో నువ్వే చైర్మన్, నువ్వే వైస్‌చైర్మన్ అంటూ సంబురపెట్టే మాటలతో ఎవరెస్టు శిఖరాలను ఊహాలలోకంలో కార్యకర్తలను ఎక్కించిన ఆయా రాజకీయ పార్టీల నేతలు హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికలలో ఆర్థికంగా వారిపై భారం పడకుండ డబ్బు ఉన్న సంపన్నులను, రెండు మున్సిపాలిటీల పరిధిలో వెతుకుతూ... వెంబడిస్తూ... వారి వారి పార్టీల జెండాలను వారి వారి మెడల్లో వేస్తున్నారు. ఏళ్ల తరబడి కార్యకర్తలుగా కంచుగంటలాగా మోగుతూ, పార్టీల కోసం శ్రమించిన కార్యకర్తలు ద్వితీయ శ్రేణి నేతలు.. అందులోని విద్యావంతులు.. సామాజిక స్పృహ కల్గిన వారు. ప్రజలకు సేవచేయలన్న సంకల్పబలం ఉన్నవారు, నీతివంతులు, రాజకీయంలో నిజాయితీ కలవారు. వీరందరిని డబ్బు ఉన్న సంపన్నులు వారికి ఉన్న బలాలను రాజకీయ పార్టీల నేతల ముందు ప్రదర్శిస్తూ.. ఇంతకాలం పార్టీల కోసం సేవ చేసిన వారిని కూరలో కరివేపాకు లాగా వాడుకుని పక్కన పడేస్తున్న సంఘటనలపై రెండు మున్సిపాలిటీల పరిదిలో ఆయా రాజకీయ పార్టీల నేతలు వారి అక్కసును వెల్లగక్కుతున్నారు. ఇప్పటికైన రాజకీయ పార్టీల నేతలు పార్టీల బలోపేతం కోసం కష్టపడ్డవారిని గుర్తించి, వారిలో కొంతలో కొంత రాజకీయంగా అవకాశం కల్పిస్తే.. ఆ పార్టీలకు, ఆ కార్యకర్తలు అండదండగా నిలుస్తారు.. పార్టీ గెలుపుకు కృషి చేస్తారు. కార్యకర్తలు కన్నీరు పెడితే భవిష్యత్తులో కార్యకర్తల ఆగ్రహానికి గురై చరిత్ర కాలగర్బంలో ఎవరైన కలిసిపోక తప్పదు గాక తప్పదు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత కలెక్టరేట్‌లోని గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూలి గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని,జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి జాతీయ పతాక ఆవిష్కరణ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు.



ఎఎనఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్ర మాల వివరాలను క్లు ప్తంగా అందజే యాలని అన్నారు. గణతంత్ర వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, ఏసీపీ జి.కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ ,రమేష్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో సింగరేణి మనుగడకే ముప్పు

టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో సింగరేణి మనుగడకే ముప్పు వాటిల్లుతుందని టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. సింగరేణిలోని పలు సమస్యలపై ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్యకు టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఉపాధినిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముకగా నిలిచిన సింగరేణి సంస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎటిఎంలా మార్చివేసిందన్నారు. దీంతో సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదాన్ని తీసుకు వస్తుందన్నారు. కాంగ్రెస్ పెద్దలు సింగరేణిని కొత్త కొత్త అక్రమాలతో దోచుకుంటున్నారన్నారు. సాక్షాత్తు సిఎం, డిప్యూటీ సిఎం, మరో మంత్రి అనుయాయులకు కట్టబెట్టేందుకు చేసిన కుట్రలు బహిర్గతం అయ్యాయని అన్నారు. డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క పెట్టిన మీడియా సమావేశమే దానికి సాక్ష్యమన్నారు. సిఎం బంధువు కంపెనీ, బట్టి విక్రమార్క అనుచరులు, మరో మంత్రి కంపెనీకి దక్కేలా సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ అనే కొత్త విధానానికి తెరలేపారన్నారు. ఒరిస్సాలోని నైనీ బ్లాక్ గనులు సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ ద్వారా కాంగ్రెస్ పెద్దలు సింగరేణిని దోచుకునే కుట్రలు చేశారన్నారు. కోల్ ఇండియాలో ఎక్కడ లేని సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ సింగరేణిలో ఎందు!!!ని ప్రశ్నించారు. సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ ద్వారా కాంట్రాక్టర్లను భయ పెట్టి, మభ్య పెట్టి రింగ్‌గా ఏర్పడి సింగరేణిని దోచుకోవాలని కుట్రలు చేస్తున్నారన్నారు. అంతే కాకుండా గతంలో డీజిల్ సింగరేణి బల్క్‌గా సప్లై చేసేదని, ఇప్పుడు కాంట్రాక్టర్లకే కేటాయించడంతో మరింత దోపిడీ చేస్తున్నారని అన్నారు. గతంలో మైనస్ 20 టెండర్ కోట్ చేస్తే, కాంగ్రెస్ పెద్దలు ప్లస్ 10కి పెంచి మరింత దోపిడి చేస్తున్నారన్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇప్పటి వరకు టెండర్ల దోపిడిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ హయంలో సింగరేణి సంరక్షించబడిందని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో సింగరేణి దోపిడీకి గురవుతుందన్నారు. సింగరేణి టెండర్లలో జరిగిన దోపిడీపై సీబీఐ దర్యాప్తు చేయాలని, దోపిడికి సంబంధం ఉన్న ప్రతి అధికారిని, కాంగ్రెస్ పెద్దలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు దాసరి రామ్మూర్తి, చెరుకు ప్రభాకర్ రెడ్డి, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, బేతి చంద్రయ్య, ముసుకుల అనిల్ రెడ్డి, వెంకటేష్, రవితేజ, హమీద్, కూర తిరుపతి, శ్రీనివాస్, రాజు, వినోద్, అనిల్, గంగాధర్, అజయ్, సాయిరాం, నాగరాజ్, రాజేందర్, జీవన్, శ్రీధర్, రాజకుమార్, విష్ణువర్ధన్, రత్నాకర్, ప్రేమ్, బిఆరఎస్ పట్టణ అధ్యక్షులు మేడి సదయ్య, మాజీ కార్పొరేటర్లు మండల కిషన్ రెడ్డి, స్టాలిన్ గౌడ్, గుర్రం ముత్యాలు, రవి నాయక్, బాలరాజు రామచందర్, కుమార్ నాయక్, మొగిలి, రాకేష్ తదితరులున్నారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని శాస్త్రీనగర్ అయ్యప్ప ఆలయంలో పద్మశాలీలు మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్ లు మాట్లాడుతూ మృకండు మహర్షి సంతానం అయిన మార్కండేయుడు బాల్యంలోనే శివారాధనతో యముడిని జయించి, ఆ పరమశివుడి ఆశీస్సులతో చిరంజీవత్వాన్ని పొందిన సద్గునుడు అన్నారు. పద్మశాలీల ఆరాధ్యుడైన మార్కండేయుడి స్ఫూర్తితో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడే జీవితానికి పరమార్థం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మెరుగు యాదగిరి, మండల అధ్యక్షుడు గుండ మురళి, పద్మశాలీ సంఘం నాయకులు మిట్టపల్లి మురళి, సామల హరికృష్ణ, తుమ్మ రాములు, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, సామల రాజేంద్రప్రసాద్, మెరుగు వెంకటేష్, రమణ, యెల్ల రాజు, కామని మొండయ్య, వల్స చందు తదితరులు పాల్గొన్నారు



## జూలపల్లి తహశీల్దార్‌గా ఎస్.గిరి బాధ్యతల స్వీకరణ

శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు

ప్రజలకు అందుబాటులో ఉంటానన్న ఎమ్మార్వో

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల తహశీల్దార్‌గా ఎస్.గిరి బుధవారం స్థానిక కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సందడిగా మారింది.బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్‌కు స్థానిక ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు సాదర స్వాగతం పలికారు.తహశీల్దార్ గిరిని నాయకులు పుష్పగుచ్ఛాలతో అభినందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు.మండల అభివృద్ధికి,ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.తహశీల్దార్ స్పందిస్తూ.. నిబంధనల మేరకు పారదర్శకమైన పాలన అందిస్తానని,ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో లంక స్వామి (చీమలపేట సర్పంచ్),తొంటి మధుకర్ (ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు), మానుమండ్ల శ్రీనివాస్ (కాంగ్రెస్ నాయకులు),పబ్బాల శంకర్ (అబ్బాపూర్ వార్డు సభ్యులు), వార్త జర్నలిస్ట్ కత్తెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి వికాస్ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యాడు. నవంబర్ 6, 2025న కరీంనగర్‌లోని అంబేద్కర్ క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి రగ్బీ అండర్ 14 పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 22 నుంచి 24 వరకు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అండర్ 14 పోటీలకు వికాస్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తగరం తిరుపతి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వికాస్‌ను బుధవారం పాఠశాల ఆవరణలో పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీం ఖాన్ అభినందించారు.

## వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై రమేష్

ఒదెల, ప్రభాతవార్త:



వార్త జాతీయ దినపత్రిక ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన క్యాలెండర్‌ను ఒదెల మండలంలోని పొత్కపల్లి పోలీస్ స్టేషన్లో మంగళ వారం వార్త నూతన క్యాలెండర్ ను ఎస్సై దీకొండ రమేష్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను ప్రభుత్వం అధికారం దృష్టికి తీసుకుపోవడానికి వార్త దినపత్రిక ఎన్నో సంవత్సరముల నుండి కృషి చేస్తుందని అలాగే సమాజంలో జరిగే ఎన్నో కథనాలతో నిజాలను నిర్భయంగా వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి సమాజానికి చేరవేయడంలో వార్త జాతీయ దినపత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వీరస్వామి వార్త విలేకర్ చెరుకు శంకరయ్య పోలీస్ సిబ్బంది ధనలక్ష్మి లు పాల్గొన్నారు.

## కేజీవీల్స్ ట్రాక్టర్‌కు 5 వేలు జరిమానా

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో కేజీవీల్స్‌తో రోడ్డుపై నడుస్తున్న ట్రాక్టర్‌ను ఎస్సై చంద్రకుమార్ పట్టుకున్నారు .గ్రామానికి చెందిన సాగర్ రావు కేజీవీల్స్ ట్రాక్టర్ ను పట్టుకొని తహశీల్దార్ కు అప్పజెప్పగా తాసిల్దార్ బషీరుద్దీన్ 5 వేలు జరిమాన విధించారు. కేజీవీల్స్ తో రోడ్ల పైకి రాకూడదని ఒకవేళ వచ్చినట్లయితే జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవని ఎస్సై చంద్రకుమార్ హెచ్చరించారు.

చొప్పదండి వార్త

# కొండగట్టు బీట్‌లో ఆల్ ఇండియా టైగర్స్ ఎస్టిమేషన్ సర్వే

మల్యాల/ ప్రభాతవార్త

ఆల్ ఇండియా టైగర్స్ ఎస్టిమేషన్ కార్యక్రమంలో భాగంగా మల్యాల మండలం ముత్యంపేట ఫారెస్ట్ బీట్ పరిధిలోని కొండగట్టు ప్రాంతంలో బుధవారం అటవీశాఖ అధికారులు వన్యప్రాణుల గణన కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా, అటవీ ప్రాంతంలో ఉండే శాకాహార మాంసాహార వన్యప్రాణుల లెక్కలను ప్రత్యేక యాప్ లో నమోదు చేసేందుకు గాను అధికారులు, అటవీ ప్రాంతంలో వాటి ఆనవాళ్లు,



తిరిగే ప్రదేశాల అడుగుల గుర్తింపు ఆధారంగా యాప్ లో నమోదు చేస్తున్నారు, పలుచోట్ల జంతువుల కోసం ఏర్పాటుచేసిన నీటి కుండీలను కూడా పరిశీలించి అటవీ వన్యపురాణంలో రక్షణకు చర్యలపై పలు అంశాలను నమోదు చేపడుతున్నారు, కార్యక్రమంలో కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి గులాబ్ మోహినుద్దీన్, రేంజ్ అధికారి మోనిక, ముత్యంపేట, కొండగట్టు బీట్ అధికారి ఈ, ప్రవీణ్ కుమార్ బేస్ క్యాంప్ వాచర్ మహేందర్ పాల్గొన్నారు

## నూకపల్లిలో గ్రామ సీఎం కప్ ఎంపిక పోటీలు

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం నూకపల్లి గ్రామ సీఎం కప్ సెలక్షన్స్ ఈనెల 22న ఉదయం 10 గంటలకు నూకపల్లిలోని శ్రీ ప్రతిభ హై స్కూల్ లో ఎంపిక పోటీ లు నిర్వహించబడు తుందని వ్యాయామ ఉపాధ్యాయుడు విశ్వ ప్రసాద్ తెలిపారు, వాలీబాల్ కోకో సీనియర్స్ 20 సంవత్సరాలు దాటిన వారు, కబడ్డీ బాల బాలికలకు అండర్ 21 ఇయర్స్ లకు ఎంపిక చేయ బడుతుంద నీ, ఆసక్తి గలవారు ఆన్లైన్లో అప్లై చేసిన వారు మాత్రమే ఈ పోటీలకు అర్హులని, పోటీలలో పాల్గొనేవారు ఆన్లైన్ దరఖాస్తు ప్రతిని తీసుకొని పోటీలలో పాల్గొనాలని సూచించారు, రమేష్, నవీన్ పాల్గొన్నారు .

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జీవన్ రెడ్డి

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కడువ సురేష్ తల్లి లక్ష్మి ్మ ఇటీవల ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మృతి చెందింది, ఈ మేరకు బుధవారం జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి హాజరై సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు, కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దారం ఆది రెడ్డి తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మల్యాల/ ప్రభాతవార్త



రైతులు తమ పశువులకు ప్రభుత్వం నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి రాజ్ కుమార్ అన్నారు, మండలంలోని లంబాడి పెల్లిలో బుధవారం నిర్వహించిన శిబిరంలో 30 ఆవులకు 25 గేదెలకు చికిత్స చేసి మందులను పంపిణీ చేశారు, డి ఎల్ డి ఏ జిల్లా సూపర్వైజర్ నరసయ్య తోపాటు స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్ గా టి మనోహర్

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పురపాలక సంఘం కమిషనర్ గా టి మనోహర్ ను నియమిస్తూ ఉత్తర్వులు వెలుపడ్డాయి రాయికల్ పురపాలక సంఘం కమీషనర్ గా విధులు నిర్వర్తించిన ఆయన చొప్పదండి మున్సిపల్ కమిషనర్ గా బదిలీ అయ్యారు అయ్యారు చొప్పదండి మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన కీర్తి నాగరాజు రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా బదిలీ అయ్యారు

## మల్యాల లో వైభవంగా వెంకటేశ్వర కళ్యాణం,మార్కండేయ జయంతి

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయ 41 వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం మార్కండేయ జయంతి తో పాటు ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు, శ్రీ భక్త మార్కండేయని కి ఆలయ పూజారి ఆధ్వర్యంలో పూర్ణాహుతి, రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించగా, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతి అమ్మ వార్ల ను ప్రత్యేక వేదికపై ప్రతిష్టించి వేద మంత్రాల మధ్య భక్తుల సమక్షంలో కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు, మార్కండేయ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి, భక్త మార్కండేయుడు జయంతి వేడుకల తో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి శ్రీ స్వామివార్లను దర్శించుకున్నారు , పద్మశాలి సంఘం అధ్యక్షులు కూడా గోవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించగా, మార్కండేయ దీక్షపరులతోపాటు భక్తులు పాల్గొన్నారు,

## టెన్త్ విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలోనే చేరాలని తీర్మానం

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులంతా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే ప్రవేశాలు పొందాలని, బుధవారం జరిగిన మల్యాల మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు, మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ అభ్యర్థన తో, కళాశాలలో విద్యార్థుల ప్రవేశ సంఖ్య పెంచాలని కోరిన మేరకు స్థానిక సర్పంచ్ జయ ఆధ్వర్యంలో జరిగిన పంచాయతీ మొదటి సర్వసభ్య సమావేశంలో అడ్మిషన్ల పై ప్రతి వార్డు సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి తమ పిల్లలను పాఠశాలలో చదివే విద్యార్థులు అందరిని ప్రభుత్వ కళాశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేపట్టారు, ఉప సర్పంచ్ కటకం వినయ్, వివో శ్రీకాంత్ తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు,



## ఈనెల 23న సామూహిక అక్షరభ్యాసాలు

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలను నిర్వహిస్తున్నట్లు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు తెలిపారు ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని 9 గంటల నుండి సామూహిక అక్షరాభ్యాసాలు కొనసాగుతాయని పేర్కొన్నారు అమ్మవారి సన్నిధానంలోనే ఈ అక్షరాభ్యాసాలను నిర్వహిస్తామని ఆలయ అర్చకులు పేర్కొన్నారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అర్చకులు కోరారు

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు రాగంపేట విద్యార్థిని ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త,



మండలం పరిధిలోని రాగంపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని ఉడుత రిత్విక తెలంగాణ రాష్ట్రస్థాయి రగ్బీపోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాలసాని రాజ్ కుమార్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి రగ్బీఛాంపియన్ షిప్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో ఈనెల 22 నుండి 24 వరకు జరుగుతాయని, 14 సంవత్సరముల లోపు బాలికల విభాగంలో విద్యార్థిని పాల్గొంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రిత్వికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిదినకర్ గ్రామ సర్పంచ్ మామిడి రాజేశం,మండల విద్యాధికారి మోహన్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ అజిత ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## కాంగ్రెస్ నాయకుల నిరసనలు అర్థరహితం

మల్యాల/ ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకం పేరు మార్చినందున, గాంధీని, కుటుంబాన్ని మరోసారి హత్య చేశారని కాంగ్రెస్ నాయకులు నిరసనలు, అసత్య ప్రచారాలను చేపట్టడం అర్థరహితమని వి ,బి, గ్రామ్ చట్టం జిల్లా కో కన్వీనర్ రంగు భాస్కరాచారి అన్నారు, బుధవారం మల్యాల క్రాస్ రోడ్ వద్ద జరిగిన బిజెపి శ్రేణుల సమావేశంలో మాట్లాడారు,ఈ పథకం వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఎలాంటి భారం నెట్టడం లేదని, అంతేకాకుండా పారదర్శకత సంస్కరణలను తీసుకురావడంతో పాటు డిజిటలైజేషన్ అధర్ సీడింగ్ జియో టాకింగ్ తదితర ఆధునిక పరిజ్ఞానంతో పర్యవేక్షణ పనులు సోషల్ ఆడిట్ గ్రామసభల ముందు జవాబిదారితనం ఉండడానికి చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తే కాంగ్రెస్ నాయకులు మాత్రం గగ్గోలు పెడుతూ దుష్ప్రచారాన్ని చేస్తున్నారని విమర్శించారు,బిజెపి మండల అధ్యక్షులు మల్లేశం జిల్లా ఉపాధ్యక్షులు వేణు తోపాటు పలువురు బిజెపి శ్రేణులు పాల్గొన్నారు,

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:





పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..మంగళవారం వేములవాడ పట్టణంలోని ఇస్లాం నగర్ లో ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 10 లక్షల్లతో శంకుస్థాపన ,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు ను ప్రభుత్వ విప్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..అనంతరం వేములవాడ రూరల్ మండల పరిధిలోని 29 కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని ఇప్పటికే ఇండ్ల నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయనీ తెలిపారు.ఆనాడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలో నూతన వస్త్రాలు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు.ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు...మహిళలకు వడ్డీ లేని రుణాలు, దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నా యన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు.. జంక్షన్ల అభివృద్ధి కోసం తిప్పాపూర్ జంక్షన్ వద్ద కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు విడుదలవుతు న్నాయన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. వేములవాడలో దసరా పండుగ సందర్భంగా మహాలక్ష్మి ్మ వీధిలో జమ్మి చెట్టు వరకు నడకకు ఇబ్బందులు లేకుండా 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్లు వివరించారు. కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని

# వేములవాడ వార్త

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ అందజేత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరం అని ఉపసర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన ఎనగంటి చందు లబ్ధిదారునికి రూ.20 వేల చెక్ ను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారునికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ద్యావ శంకర్,నందగిరి అం జయ్య, అలిపిరి ఆనందం,ఎరెడ్డి శ్రీనివాస్ , ఎనగంటి రాములు, ఎనగంటి దేవరాజ్,శనిగరపు పర్షరాములు,యాదిరెడ్డి అజయ్, కరీం, మల్లేశం, అంజయ్య ,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాజీపేట పాఠశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్,మోటివేషన్‌పై సదస్సు

ప్రభాతవార్త, వేములవాడ రూరల్:



రూరల్ మండలంలోని హనుమాజీపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, మోటివేషన్ క్లాస్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సైకాలజిస్ట్ అడిగె శ్రీనివాస్ బుధవారం విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. 10 వ తరగతి లో ఉత్తమ ఫలితాలు వచ్చి ఎందుకు అనుసరించవలసిన మెలకువలను వివరించారు. విద్యార్థులు పరీక్షల సమయంలో చరవాణికి, టివిలకి దూరంగా ఉండటం, ఇన్స్టాగ్రామ్ స్నాప్ చాట్ లను అలవాటు చేసుకోవద్దన్నారు.ముఖ్యంగా విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా వినడం, క్రమశిక్షణ పాటించడం లాంటివి చేస్తే పబ్లిక్ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధిస్తారని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెప్పు.శ్రీకాంత్ రావ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. టీచర్లు చెప్పింది వినడమే కాకుండా, ఆచరణలో పెడితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, దాని కోసం ప్రణాళిక బద్ధంగా చదివితేనే సాధ్యమని వివరించారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడలకు చెందిన పెరుమాండ్ల బాలయ్య, మండలోజు భూలక్ష్మి, వాసాల ఆనందం ఇటీవల మరణించగా వారి కుటుంబాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాస్, విజయ్ యాదవ్, ప్రేమ్, రాజు తదితరులున్నారు.



# రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం : ఎస్ఐ మోతిరాం

రుద్రంగి ప్రభాత వార్త:

రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యమని ఎస్ఐ మోతిరాం అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో అరైవ్అలైవ్కార్యక్రమంలో భాగంగా రుద్రంగి పోలీస్ ఆధ్వర్యంలో యువకులకు రోడ్డు ప్రమాదాల నివారణపై ఎస్ఐ మోతిరాం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రజల్లో, యువకుల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలన్నారు. మద్యం తాగి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సిగ్నల్ జపింగ్ వంటి నిరక్ష్యప్ల చర్యలే రోడ్డు ప్రమాదాలకుప్రధాన కారణాలని తెలిపారు. గత సంవత్సరంలో రుద్రంగి




గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కంటె రాములు కొడుకు కంటె రెడ్డి తన తండ్రి అకామృతితో కుటుంబానికి ఏ విధంగా నష్టం జరిగిందో యువకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గంగరాజు, పోలీస్ సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలి

### బిజెపి మండల అధ్యక్షులు విజేందర్

చందుర్తి ప్రభాతవార్త:

బూత్ స్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలని భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ అన్నారు, చందుర్తిలో బుధవారం బిజెపి పార్టీ బూత్ నిర్మాణ్ అభియాన్ మండల కార్యశాల" సమావేశం జరిగింది, బిజెపి పార్టీకి బూత్ స్థాయే కీలకమన్నారు,ప్రతి నాయకుడు ముందుగా తమ బూత్‌లను పటిష్టం చేయాలని, పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలన్నారు,బలమైన బూత్‌లు బలమైన పార్టీని నిర్మిస్తాయని కాబట్టి ప్రతి బూత్ కమిటీ సమగ్ర ఓటరు డేటా, నిరంతర ప్రచారం పోలింగ్ రోజుకు పూర్తి స్థాయి సంసిద్ధతను కలిగి ఉండాలన్నారు, సమన్వయం అత్యంత కీలకమని,కార్యకలాపాలు జిల్లా వ్యూహాన్ని సమర్థవంతంగా అనుసంధానించాలని. శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు చురుకైన పర్యవేక్షణ మద్దతు ద్వారా బూత్‌లను బలోపేతం చేయాలన్నారు ప్రతి స్థాయిలో సంస్థాగత ప్రణాళికలను క్రమశిక్షణతో అమలు చేయడం ఎన్నికల విజయాన్ని రాజకీయ బలాన్ని నిర్ణయిస్తుందన్నారు. కార్యకర్తల అంకితభావమే పార్టీ



విజయాలకు మూలాధారమన్నారు,ప్రతి వార్డు ప్రతి బూత్‌లో బలమైన నిర్మాణం అవసరమని,ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు,ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ మెంబెర్ పొంచెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శులు పెరుక గంగరాజు,మర్రి మల్లేశం, నాయకులు నరాగు ల గంగ స్వామి చినుముల హనుమయ్య చారి, పత్తిపాక శ్రీనివాస్, చింతగుంట గంగాధర్, ఎగమంటి శ్రీనివాస్ గడికొప్పుల జీవన్, మల్లేశం లోకోజు సతీష్, చింతగుంట సాగర్, చిర్రం తిరుపతి, కూతురు మహేందర్, పెరుక రంజిత్, గోస్కుల కమలాకర్, ఐతం వంశీ, తిరుపతి రెడ్డి, మనోహర్ రెడ్డి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

ప్రభాతవార్త కోనరావుపేట:

కొనరావుపేట మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం నుండి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దేవాలయ అభివృద్ధికి సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు చౌటపల్లి సరళ పద్మశాలి సంఘం నాయకులు మహిళలు భక్తులు పాల్గొన్నారు

# మేడారం జాతరకు మంథని బస్టాండ్ నుండి 170 ప్రత్యేక బస్సులు

**మంథని పరిసర ప్రాంత ప్రజలు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలి**

**-ఆర్ఎంలు భూపతిరెడ్డి , మల్లేశం**

మంథని ప్రభాతవార్త;

ఈ నెల 25వ తేదీ నుండి 31 వ తేదీ వరకు మేడారంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు మంథని బస్టాండ్ నుండి మేడారం కు 170 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు టీజీఎస్ ఆర్టిసి డిప్యూటీ ఆర్ఎం లు భూపతిరెడ్డి (ఆపరేషన్), మల్లేశం (మెకానికల్) లు తెలిపారు.మేడారం జాతర 2026 ఏర్పాట్లను పర్యవేక్షించడానికి టీజీఎస్ ఆర్టిసి డిప్యూటీ ఆర్ఎం లు భూపతిరెడ్డి (ఆపరేషన్), మల్లేశం (మెకానికల్) లు మంథని బస్ స్టేషన్ పాయింట్ ను బుధవారం సందర్శించి ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని అధికారులకు తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి ప్రయాణానికి గాను మంథని నుండి మేడారం కు పెద్దలకు 350 రూపాయలు, చిన్న పిల్లలకు 210 రూపాయలు గా చార్జి ఉంటుందని ఇట్టి ప్రత్యేక బస్సులలో మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని తెలిపారు. టీజీఎస్ఆర్టిసి బస్సులు సమ్మక్క సారలమ్మ గద్దెల దగ్గరి వరకు వెళుతాయని, ప్రవేట్ వాహనాలు గద్దెలకు దూరంగా



వెళుతాయని పేర్కొన్నారు. ఆర్టిసి బస్సులలో ప్రయాణం సురక్షితం అని ప్రవేట్ వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరం అని అన్నారు. మంథని పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకుని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి సమ్మక్క సారలమ్మ కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మంథని డిపో మేనేజర్ వి.శ్రవణ్ కుమార్, మెట్టుపల్లి డిఎం. సరస్వతి, వేములవాడ డిఎం శ్రీనివాస్, మంథని డిపో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్, బస్టాండ్ ఎస్ఎం రవీందర్, కె కె రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## రోడ్ల మూలమలుపుల వద్ద చెట్ల కొమ్మల తొలగింపు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లే మార్గంలో రోడ్డుపై మూల మలుపుల వద్ద అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. మూల మలుపుల వద్ద వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి బుధవారం ఈ పనులను చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ రత్న సురేష్ తదితరులున్నారు.

## ప్రారంభమైన శ్రీపాద కప్ మండల స్థాయి క్రికెట్ టోర్నీ

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీ పరిధిలో గల సింగిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ పాద కప్ మండల స్థాయి క్రికెట్ టోర్నీ బుధవారం ప్రారంభమయ్యింది. కాంగ్రెస్ రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర రావు ముఖ్యఅతిథిగా హాజరై టాస్ వేచి పోటీలను ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో సుందిళ్ల, రామయ్య పల్లె గ్రామాల జట్లు తలపడ్డాయి. ఈ పోటీల్లో సుందిళ్ల గ్రామ టీం విజయం సాధించింది. ఈ క్రికెట్ పోటీల్లో మండలంలోని 20 టీములు పాల్గొననున్నాయి. ఈ క్రికెట్ పోటీలు ఈ నెల 26 వరకు జరగనున్నాయి. ఫైనల్‌లో విజయం సాధించిన టీంకు రూ.10,016,అలాగే ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5,016 నగదు బహుమతి అందించనున్నట్లు ఆర్గనైజర్స్ కొర కొప్పుల సదానందం, శ్రీపతి అరుణ్, నారగోని శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చందనాపూర్ గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్, మాజీ ఎంపిటీసీ ఏలువాక ఓదెలు పటేల్, వార్డు సభ్యులు అజయ్ గౌడ్, గోశిక సంతోష్ తదితరులున్నారు.

## అప్పన్నపేటలో సిఎం కప్ పోటీలు ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలోని జడ్పిహెచఎస్ పాఠశాలలో సిఎం కప్ 2వ ఎడిషనల్ ఆటల పోటీలను సర్పంచ్ ఆరె సంతోష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఆరోగ్య తెలంగాణ లక్ష ్యంగా సిఎం కప్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు చేపట్టారు. ఇక్కడ సెలెక్ట్ అయిన విద్యార్థులను మండల స్థాయికి పంపించడం జరుగు తుందని ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వేల్పు సురేందర్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, అశోక్, కనకయ్య, రాజేశ్వర రావు, సారయ్య, శ్రీనివాస్, భాస్కర్, తిరుపతి, సోనీ, జ్యోతి, వాసంతి, వెంకటస్వామి, ట్రైనీ టీచర్స్ పాల్గొన్నారు.

## లక్కారంలో సైడ్ డ్రైన్‌లో పూడిక తీత

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సైడ్ డ్రైన్‌లో పూడిక తీత పనులను బుధవారం చేపట్టారు. సర్పంచ్ అత్తె చంద్రమౌళి ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో ఈ పనులు నిర్వహించారు. సైడ్ డ్రైన్‌లో పూడిక పేరుకు పోవడంతో మురుగునీరు ముందుకు సాగక తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ స్థానికులు పడుతున్న ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని పనులు చేయించినట్లు సర్పంచ్ తెలిపారు. దీంతో గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు చెప్పారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల కేంద్రంలో ముత్తారం శ్రీ మార్కండేయ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతిని బుధవారం నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయుని చిత్రపటానికి సంఘం అధ్యక్షులు చిలగాని సారయ్య, ప్రధాన కార్యదర్శి ఎనగందుల రమేష్ పూలమాలలు వేసి, అనంతరం పూజలు చేపట్టారు. శివారాధనతో యముడిని జయించిన సద్గునుడు మార్కండేయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దుర్శెట్టి కుమారస్వామి, ఉపాధ్యక్షులు పర్కిపండ్ల రమేష్, సహాయ కార్యదర్శులు భూర సుగుణ, పర్ష సదయ్య, ముఖ్య సలహాదారులు గూట్ల రవీందర్, కళ్యాణపు చిన్న రాయమల్లు, కార్యవర్గ సభ్యులు తాటిపాముల సదయ్య, ఎనగందుల రమేష్, మచ్చ చంద్రశేఖర్, గడ్డం విద్యా సాగర్, తాటిపాముల గణేష్, ఆడేపు రాజేందర్ తదితరులున్నారు.

## కళా బృందంతో అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త:

ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం విభూతి బ్రదర్స్ కళాజాత బృందం వారు నాబార్డ్ వారి ఆర్థిక సహాయంతో వీధి నాటిక, జానపద గీతాలు, మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలో అనేక బ్రాంచ్లలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ముత్తారంలో బ్యాంకు స్కీమ్స్, కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన 436, ప్రధానమంత్రి సురక్ష 20 రూపాయలు అటల్ పెన్షన్ యోజన పథకం, బాలిక సుకన్య సమృద్ధి యోజన పథకం, ఎన్‌పిఎస్ వాత్సల్య, ఎసబిఐ జనరల్ ఇన్సూరెన్స్ అవగాహన కల్పించారు. అదేవిధంగా సైబర్ మోసాల నుండి జాగ్రత్తలు వహించి, ఓటిపి ఎవరికి తెలియపరచవద్దు, డిజిటల్ అరెస్టులు నమ్మవద్దని, ఏపీకే ఫైల్స్ బ్లూ రంగులో ఉండే యాప్‌ను ప్రెస్ చేయవద్దని, ఆన్లైన్ యాప్‌లను డౌన్లోడ్ చేయవద్దని, కళాకారులతో అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్, సిబ్బంది ఉన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమీక్ష

**రామగిరి, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 3 ఏరియాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిఎం సుంకర మధుసూదన్ సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో వేడుకలను ఘనంగా నిర్వహించనునట్లు వారు తెలిపారు. మొదట జాతీయ జండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం అనంతరం ఏరియా నుండి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమము అనంతరం పాఠశాల విధార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిఎం తెలిపారు. వేడుకలకు వచ్చే వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎసఓటూజిఎం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, ఐఈ డీజీయం బి.టి. మురళీ కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజారెడ్డి, డి.జనార్ధన రెడ్డి, రాజేంద్ర కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

ముత్తారం, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో ముత్తారం మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌ను బుధవారం దరియాపూర్‌లోని మోడల్ స్కూల్‌లో నిర్వహించారు. ముత్తారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు ఈ టెస్ట్‌ను చేపట్టారు. ఈ పోటీల్లో మొత్తం 6 గురు విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఇందులో మారుపాక సిరి చందన, కొండిళ్ల రమ్య, చెల్కల నిహాంత్, చిక్కుల మాధురి, తోట సాత్విక, నాంసాని హరిత్ ఉన్నారు. ఈ సందర్భంగా వారిని ముత్తారం ఎంఇఓ హరిప్రసాద్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, మండల సోషల్ టీచర్స్ ఫోరం అధ్యక్షుడు ఐ.అశోక్ కుమార్, సెక్రటరీ బి.ఫిలిప్ ప్రసాద్, సోషల్ ఉపాధ్యాయులు చైతన్య, స్వర్ణలత, తిరుపతి, హజీరా, రాధా, మనోలత అభినందించారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజాంగి నందయ్య,**

**మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతివేడుకలలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజాంగి నందయ్య తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ బ్రహ్మ తన నుదుటిన 16 సంవత్సరాల ఆయుష్షు ఇచ్చినప్పటికి తను శివారాధన, భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో గురువుల పట్ల వినయ విధేయలతో యమధర్మరాజుని ఎదురించి చిరంజీవిగా నిలిచాడు. మార్కండేయ పురాణం రాసి నేడు మానవజాతికి ఆదర్శ ప్రాయుడయ్యాడని కొనియాడారు. నేడు మార్కండేయ పద్మశాలి నేతన్నల కుల దైవంగా పూజలందుకుంటున్నాడని కొనియాడారు. అనంతరం పద్మశాలి సేవా సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు,పొలాస గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షు, కార్యవర్గ సభ్యులు తదితరులున్నారు.



## రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



రానున్న మున్సిపల్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ కార్యకర్తలకు సూచించారు. బుధవారం మండలంలోని ధర్మారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల పని చేయాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఎలాగైనా మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుకుంటలో సీఎం కప్ క్రీడా సంబరాలు

కబడ్డీ, ఖోఖో పోటీలకు పోటెత్తిన యువత

క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తాం

సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్



**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో రెండో విడత సీఎం కప్ గ్రామస్థాయి ఎంపిక పోటీలు అత్యంత ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా వేడుకను స్థానిక సర్పంచ్ సంపత్ కుమార్, మండల విద్యాధికారి సరస్వతి, కాంప్లెక్స్ హెచ్ఎం కే.రవీందర్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. గ్రామస్థాయిలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అలాగే అథ్లెటిక్స్ విభాగాల్లో ఈ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంఈఓ సరస్వతి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం చేకూరడమే కాకుండా, మానసిక ఉల్లాసం మరియు క్రమశిక్షణ పెరుగుతాయని, ఇది విద్యార్థుల సమగ్ర వికాసానికి తోడ్పడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ ఎంపిక పోటీల్లో స్థానిక యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్, వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి రమేష్, క్రీడల నిర్వహణను పర్యవేక్షి ంచగా, వార్డు సభ్యులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక యువత క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

## ఫిరాయింపులపై కఠిన చట్టం తేవాలి..!

తెలంగాణ మహిళా మిత్ర వ్యవస్థాపకురాలు గోలివాడ చంద్రకళ

గోదావరి ఖని, ప్రభాత వార్త:



మున్సిపల్ ఎన్నికల్లో ఒక పార్టీ తరపున గెలిచి, తర్వాత మరో పార్టీలోకి ఫిరాయించే సంస్కృతికి అడ్డుకట్ట వేయాలని ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలోని తెలంగాణ మహిళా మిత్ర వ్యవస్థాపకురాలు గోలివాడ చంద్రకళ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ఈ తరహా ఫిరాయింపుల వల్ల ప్రజల తీర్పుకు విలువ లేకుండా పోతోందని గోలివాడ చంద్రకళ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని వారు కోరారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే దశలోనే, తాము గెలిచిన తర్వాత ఫిరాయింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని అంగీకరిస్తూ హామీ పత్రం సమర్పించేలా నిబంధనలు రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికల్లో ఫిరాయింపులు అధికంగా జరుగుతున్నాయని, దీనివల్ల ఓటర్ల నమ్మకానికి భంగం కలుగుతోందని పేర్కొన్నారు. ప్రజలు ఏ పార్టీపై విశ్వాసం ఉంచి ఓటు వేస్తారో, అదే పార్టీకి ప్రతినిధిగా అభ్యర్థి కొనసాగాల్సిన బాధ్యత ఉందన్నారు. ఫిరాయింపులకు పాల్పడిన ప్రజాప్రతినిధులను అనర్హులుగా ప్రకటించేలా, వారి పదవులను రద్దు చేసే విధంగా స్పష్టమైన చట్టపరమైన నిబంధనలు రూపొందించాలని గోలివాడ చంద్రకళ కోరారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలంలోని స్థానిక భక్త మార్కండేయస్వామి దేవాలయంలో బుధవారం రోజున భక్త మార్కండేయ స్వామి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డ్రీ. భోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం బిజెపి మండల అధ్యక్షులు శ్రీధర్, రాష్ట్ర పద్మశాలి మహిళా ఉపాధ్యక్షురాలు సింగం పద్మ, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు బందారి మహేష్, ఆలయ కమిటీ అధ్యక్షులు బుధారపు పరమేశ్వర్, జగిత్యాల పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు భోగరాజు కుమార్, జగిత్యాల పట్టణ కోశాధికారి కొక్కుల ప్రభాకర్, ఉపాధ్యక్షులు బంక రాజ్ కుమార్, జక్కుల సుధాకర్, చెట్పెల్లి రాజనర్సు, ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీనివాస్, విజయ్, మల్లేశం మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి జయంతి వేడుకల్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్కండేయేశ్వర స్వామి ఆలయంలో రాజేశ్వర శర్మ నేతృత్వంలో మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం పద్మశాలి కుల మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. చివరగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కొంక సుధీర్ కుమార్, ప్రధాన కార్యదర్శి భోగ మల్లేష్, ఉపాధ్యక్షులు వెలగందుల అనిల్, బైరి మల్లేష్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం విజయవంతం

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని బతికపల్లి గ్రామంలో మహాలక్ష్మి డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరం విజయవంతమైంది. వైద్య శిబిరాన్ని సర్పంచ్ ముంజమహేశ్వరి మధుకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు, మానవునికి సోకే అన్ని రోగాలకు మూల కారణం నోరు, దంతాలు కాబట్టి దంతాలను రక్షించుకుంటే అన్ని అవయవాలు రక్షించుకోవచ్చు అని తెలిపారు. దంత వైద్య శిబిరంలో డాక్టర్లు చంద్రశేఖర్, నందకిషోర్, పూర్ణచందర్, ప్రశాంత్, శశికుమార్ రోగులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కస్తూరి పద్మ మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలుసాని శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, నాయకులు పెయ్యాల మాధవరెడ్డి, నాగిరెడ్డి నరసింహారెడ్డి, పర్స మునిందర్, సుంకేదుర్గ ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మార్కండేయ జయంతి ని పురస్కరించుకొని మండల కేంద్రం తో పాటు మండలంలోని శ్రీరాముల పల్లె, లోతునూరు, వేణుగుమట్ల, రంగధాముని పల్లె గ్రామాలలోని మార్కండేయ ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం అందజేశారు. శ్రీరాములపల్లి లో సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్, ఉపసర్పంచ్ గడ్డం కవిత రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు సూర్య మరియు నూతన పాలకవర్గానికి పద్మశాలి సంఘం సభ్యుల శాలువాలతో సత్కరించి మార్కండేయ స్వామి చిత్రపటాలను అందజేశారు. మండల కేంద్రంలో స్వామివారి చిత్రపటానికి పులమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గొల్లపల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులు అంకం భూమయ్య, ప్రధాన కార్యదర్శి చౌటపెల్లి తిరుపతి (బట్టల), ఉపాధ్యక్షులు గాజెంగి హనుమండ్లు, కోశాధికారి అంకం లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి చౌటపెల్లి రఘునంద్న, శ్రీరాములపల్లి అధ్యక్షులు కట్కం రాజలింగు, ఉపాధ్యక్షులు వడ్లకొండ మహేష్, ప్రధాన కార్యదర్శి కట్కం రమేష్ లోత్తునూర్ అధ్యక్షులు కొప్పు అంజయ్య, ఉపాధ్యక్షులు సామల పెద్ద గంగారాం, కొప్పు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం సుద్దపెల్లి గ్రామ శాఖ కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని సుద్దపెల్లి గ్రామ పద్మశాలి సంఘం కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గుర్రం విద్యాసాగర్, గౌర వాధ్యక్షులుగా గంట్యాల లింగయ్య, ఉపాధ్యక్షులుగా లైసెట్టి శంకర్, ప్రధాన కార్యదర్శిగా కొప్పుల కుమారస్వామి, సంయుక్త కార్యదర్శిగా గంట్యాల వెంకటేష్, కోశాధికారిగా పన్యాటి రామ్మోహన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం, ప్రధాన కార్యదర్శి అంద వెంకటేశం, కార్యదర్శి భోగ గంగాధర్, పోపా జిల్లా కార్యదర్శి కట్ల రమేష్ పద్మశాలి కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్టర్‌లో రైతుల వివరాలు నమోదు

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని నరసింహునిపేట గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ సంధి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారి అక్షయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఫార్మర్ రిజిస్ట్రీ అప్ లో రైతుల వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పట్టి విక్రమార్క

ధర్మపురి, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంతోపాటు మండలంలోని నేరెళ్ల గ్రామంలో రూ.263.40 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించి బుధవారం రాష్ట్ర మంత్రులైన తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల తోపాటు పలువురు ఎమ్మెల్యేలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఇదేనా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సి ఉంటుందని, అందుకే తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. అందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చామని అన్నారు. ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాన్ని నిర్మించి, కుల మతాలకతీతంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ధర్మపురి క్షేత్రంలో గోదావరి నీరు కలుషితం కాకుండా మురుగునీటి శుద్ధి కేంద్ర నిర్మాణం కోసం రూ.24.50 కోట్లతో వ్యయంతో పోటీ చేయడం జరుగుతుందని, ధర్మపురి పట్టణంలో రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాల కోసం రూ .15 కోట్లు,ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం రూ.10 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ప్రస్తుతం 263.40 కోట్ల వ్యయంతో 15 అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు కులాల వారీగా విద్యార్థులకు వసతి గృహాలను నిర్మించి, వారి మధ్య అసమానతను పెంచిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన విద్యతోపాటు, అక్కడే ఉండి చదువుకునేలా అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికపరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ లతో ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్నామని అన్నారు. మహిళల లబ్దికోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని, దాంతో వారు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.అలాగే ఉచిత విద్యుత్ సౌకర్యంతో నిరుపేదలకు లబ్ధి చేపడుతుందని అన్నారు. అలాగే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయం పట్ల నిరక్ష్యంగా వ్యవహరించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయం అంటే ఒక పండుగలా మారిందని అన్నారు. రూ.2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, అలాగే వరి ధాన్యానికి బోనస్ డబ్బులు సైతం అందిస్తున్నామని అన్నారు. రైతులు ఆయిల్ పామ్ పంటలను సాగు చేయాలని,దాంతో ఆర్థికపరంగా ఎంతో లబ్ధి చేకూరుతుందని సూచించారు.అలాగే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇతర మంత్రుల సహకారంతో నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన నుండి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నానని అన్నారు. ధర్మపురి నియోజకవర్గం పరిధిలోని మూడు గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని, అలాగే ట్రాన్స్ కో డివిజన్ ఏర్పాటు, విద్యుత్,తీగల,పోల్స్ కోసం మారో రూ.6 కోట్లు మంజూరు చేయాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కోరగా,అందుకు ఆయన సానుకూలంగా స్పందించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మకాన్ సింగ్, ఎన్ పి డి సీ ఎల్ సి ఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రామగుండంలో మేయర్ పందెం

**నాయకత్వం కంటే లెక్కల రాజకీయంఅభ్యర్థుల కరువా..?**

**మారిన పార్టీల ప్రమాణాలా?**

**పది కోట్ల ఖర్చుతో ఎన్నికలు**

**- సామాన్యులకు దూరమైన రాజకీయాలు**

**-పక్కనపడుతున్న ఉద్యమ నేతలు.. ముసురుతున్న అసంతృప్తి**

**సేవా రాజకీయం నుంచి పెట్టుబడి రాజకీయాల దిశగా రామగుండం**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ప్రధాన రాజకీయ పార్టీల వ్యూహాలు ప్రజాస్వామ్య సారాంశాన్ని ప్రశ్నించే స్థాయికి చేరుకున్నాయి. ఈ ఎన్నికలు కేవలం వార్డు స్థాయి పోటీగా కాకుండా, డబ్బు-బలం-ప్రభావం ఆధారంగా సాగే రాజకీయ లెక్కల పోరుగా మారుతున్నాయి. మేయర్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియనే చూస్తే, ఈ వాస్తవం స్పష్టంగా అర్థమవుతుంది.సాధారణంగా మేయర్ అభ్యర్థి అంటే ప్రజల్లో గుర్తింపు, స్థానిక సమస్యలపై పట్టున్న నాయకత్వం, పార్టీకి దీర్ఘకాల సేవ చేసిన అనుభవం ఉండాలి. కానీ రామగుండంలో మాత్రం ఈ ప్రమాణాలు పక్కకు నెట్టి, ఆర్థిక బలం, అంగబలం, ఎన్నికల మేనేజ్‌మెంట్ సామర్థం ఉన్నవారినే పార్టీల పెద్దలు చూస్తున్నారు. దీంతో ప్రధాన పార్టీల్లో సరైన మేయర్ అభ్యర్థులు లేరన్న భావన ఏర్పడుతోంది. ఇది నిజానికి అభ్యర్థుల లేమి కాదు.. పార్టీల మారిన రాజకీయ దృక్పథానికి ప్రతిబింబం.ఈసారి రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పదవి దక్కాలంటే, వ్యక్తిగత విజయం మాత్రమే సరిపోదు. కనీసం 20 మంది కార్పొరేటర్లను గెలిపించే బాధ్యతను మోయగలగాలి అన్నది పార్టీల అంతర్గత షరతుగా మారింది. అంటే మేయర్ అభ్యర్థి అనేది ఒక వ్యక్తి కాదు, ఒక పూర్తి రాజకీయ ప్యాకేజీగా పార్టీల దృష్టిలో ఉంది. వార్డుల వారీగా అభ్యర్థులను ఫైనల్ చేయడం నుంచి, ప్రచారం, వ్యయభారం, సమీకరణాలన్నీ మేయర్ అభ్యర్థే చూసుకోవాలన్న అంచనాలు పెరిగాయి.ఇందులో మరో కీలక అంశం!!ఖర్చు. రామగుండం లాంటి పారిశ్రామిక, పట్టణ స్వభావం ఉన్న ప్రాంతంలో ఈసారి ఎన్నికల వ్యయం పది కోట్ల రూపాయలను దాటుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. వార్డు స్థాయిలో బలమైన పోటీ, స్వతంత్ర అభ్యర్థుల ఉనికి, కుల-సామాజిక సమీకరణాలు, అధికార-ప్రతిపక్షాల మధ్య తీవ్రమైన పోటీ.. ఇవన్నీ కలిసివచ్చి ఖర్చును విపరీతంగా పెంచుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సామాన్య నేపథ్యం నుంచి వచ్చిన నాయకులు సహజంగానే వెనక్కి తగ్గుతున్నారు.ఈ పరిస్థితి పార్టీల్లో అంతర్గత అసంతృప్తిని పెంచుతోంది. సంవత్సరాల తరబడి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు, ఉద్యమాల ద్వారా ఎదిగిన నాయకులు తమను పక్కన పెట్టారని భావిస్తున్నారు. "సేవ, నిబద్ధత, సిద్ధాంతాలకంటే పెట్టుబడే రాజకీయ అర్హతగా మారిపోయిందా?" అన్న ప్రశ్న పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. ఇది రాబోయే రోజుల్లో రెబల్ అభ్యర్థుల పెరుగుదలకు, లోపలి చీలికలకు దారితీయవచ్చన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.మరోవైపు, పార్టీల దృష్టిలో ఇది తప్పనిసరి పరిస్థితిగా మారింది. అధికారం దక్కించుకోవాలంటే ఖర్చు తప్పదని, కార్పొరేషన్ స్థాయిలో రాజకీయాలు పూర్తిగా మారిపోయాయని నాయకత్వం భావిస్తోంది. గెలుపు కోసం అవసరమైన వనరులు సమకూర్చగలిగితేనే భవిష్యత్ రాజకీయాల్లో నిలదొక్కుకోవచ్చన్న ఆలోచన బలపడుతోంది. ఈ లెక్కల రాజకీయాల్లో ప్రజాస్వామ్య విలువలు రెండో స్థానానికి జారిపోతున్నాయి.మొత్తంగా చూస్తే, రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు ప్రజా సమస్యలపై పోటీగా కాకుండా, సామర్థ్యం పేరుతో సాగుతున్న పెట్టుబడి రాజకీయాలుగా మారుతున్నాయి. మేయర్ పదవి ప్రజలకు సేవ చేసే నాయకత్వానికి ప్రతీకగా ఉండాల్సిన చోట, ఇప్పుడు పార్టీలకు ఫండ్ ఇచ్చే శక్తి ఉన్నవారి కోసం మాత్రమేనన్న అభిప్రాయం బలపడుతోంది. ఇది స్థానిక స్వపరిపాలన వ్యవస్థ భవిష్యత్తుపై ప్రశ్నార్థకంగా మారుతోంది.ఈ ఎన్నికల్లో చివరికి ఎవరు గెలుస్తారన్నది కంటే, ఎలాంటి రాజకీయ సంస్కృతి స్థిరపడుతుందన్నదే అసలైన ప్రశ్న. రామగుండం ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశను చూపిస్తాయా? లేక డబ్బే రాజకీయం అనే వాస్తవాన్ని మరింత బలపరుస్తాయా? సమాధానం ఓటర్ల చేతుల్లోనే ఉంది.

## రాజన్న కోడెలను తీసుకెళ్లే
# రైతు వాటిని సంరక్షించాలి

- పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తప్పవు
- ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- అర్హతలున్న వారికే 103 జతల జీవాల పంపిణీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలల నుంచి కోడెలను తీసుకెళ్లే రైతులు వాటిని సరంక్షించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడలోని తిప్పాపూర్‌లో గల శ్రీ రాజరాజేవ్వర స్వామి గోశాలలో అర్హులైన రైతులకు బుధవారం 103 జతల కోడెలను ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. వ్యవసాయ భూమి ఉందా, ఇప్పటికే పశువులు ఉన్నాయా అని పలువురు రైతులను ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం మాట్లాడుతూ కోడెల కోసం ప్రకటన జారీ చేశామని, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించామని, గత , ప్రస్తుత ఆన్‌లైన్ దరఖాస్తులు మొత్తం 238ఉన్నాయని వెల్లడించారు. రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక, ఆలయ అధికారులు దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఆన్‌లైన్‌లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలు మరోసారి తనిఖీ చేసిన తరువాతే కోడెలను పంపిణీ చేశామని తెలిపారు. రైతులకు తిప్పాపూర్ గోశాలలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కోడెలను రాజన్న ప్రసాదంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వాటికి గడ్డి, దాణా అందజేస్తూ సంరక్షించలని సూచించారు. పంపిణీ చేసిన కోడెలను వ్యవసాయ, పశు సంవర్దదక శాఖ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి, ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, గోశాల బాధ్యులు, తదితరులున్నారు.

## నృసింహాలయంలో ఉప ముఖ్యమంత్రి పూజలు

- పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, అధికారులు

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఉప





ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మల్లు బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లతోపాటు పలువురు ఎమ్మెల్యేలతో కలిసి దర్శించుకున్నారు. ఉదయం వేళలో ఆయన ఆలయం వద్దకు రాగానే దేవస్థానం అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి శేషవస్త్రాన్ని అందించారు. అలాగే స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మకాన్ సింగ్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ ,దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సీఎం కప్ క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు

**కాటారంలో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు**

కాటారం, జనవరి 21, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా క్లస్టర్ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన క్లస్టర్ స్థాయి సీఎం కప్ పోటీలు బుధవారం విజయవంతంగా ముగిశాయి. కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంఈఓ శ్రీదేవిల పర్యవేక్షణలో ఈ పోటీలను ఘనంగా నిర్వహించారు. వివిధ క్రీడల్లో రాణించిన క్రీడాకారులు..ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ మరియు పీడి గుర్సింగ విజయలక్ష్మి మాట్లాడుతూ.. కాటారం క్లస్టర్ పరిధిలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు సీఎం కప్ ఒక అద్భుతమైన వేదిక అని ఆమె పేర్కొన్నారు. పాల్గొన్న ముఖ్య అతిథులు..ఈ కార్యక్రమంలో కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ఉప సర్పంచ్ బానయ్య, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఆర్.సి.ఓ హరి సింగ్, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ అసనాడ మాధవి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయని, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. పర్యవేక్షణ మరియు సహకారం...ఈ క్రీడా వేడుకలో వార్డ్ మెంబర్లు రాజమల్లు, రాము, సీనియర్ నాయకులు, పీఈటీలు మహేందర్, శ్రీనివాస్, రమేష్, వీరన్న, కార్తీక్, వెంకటేష్‌లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. పంచాయతీరాజ్ సెక్రెటరీ షఫీర్ ఖాన్ ఏర్పాట్లను పర్యవేక్షించగా, గ్రామస్తులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

## కాటారంలో మార్కండేయ మహాముని జయంతి వేడుకలు

**పాల్గొన్న పద్మశాలి సంఘం నేతలు..**

కాటారం, జనవరి 21, ప్రభాతవార్త

పద్మశాలి కుల వంశోద్ధారకుడు, శ్రీ మార్కండేయ మహాముని జయంతి వేడుకలను బుధవారం కాటారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కాటారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహామునికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ.. పద్మశాలి కులస్తులందరూ మార్కండేయ మహాముని చూపిన మార్గంలో నడవాలని, కుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పులి అశోక్, దాసరి గట్టయ్య, వలస వెంకటేశ్వర్లు, పల్నాటి బలరాం, దానం రాజమౌళి, దానం సమ్మయ్య, ఎలగం రవీందర్, దానం ముక్తేశ్వర్, బండారి రాధాకృష్ణ తో పాటు ఇతర కుల పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ జయంతి ఉత్సవాలను విజయవంతం చేశారు.



## వ్యాసరచన పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన సరస్వతి విద్యార్థి

రామడుగు: ప్రభాతవార్త,



రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి ప్రజ్ఞావికాస్ కరీంనగర్ లో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్ సమీపంలోని ముచ్చింతల్ స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నిట్టు సంజన శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానాథ చార్యులు చేతులమీదుగా బహుమతిని అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజ్ఞా వికాస్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుండి ప్రపంచస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

మల్యాల /ప్రభాతవార్త



గ్రామస్థాయి నుండి క్రీడలలో పాల్గొని నైపుణ్యత సాధించి ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా రాణించాలని మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ బోట్ల జయ అన్నారు, బుధవారం మల్యాల మండల కేంద్రంలో సీఎం క్రీడా కప్ సెలక్షన్స్ ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యతోపాటుగా విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు, గ్రామస్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర, దేశస్థాయి వరకు క్రీడలలో ఆసక్తి పెంచుకొని అడ్డంకులు లేకుండా సాధించవచ్చునని అన్నారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినయ్, ఈవో శ్రీకాంత్, పాఠశాల ఇంచార్జి రామ్మోహన్ పిడి లు విశ్వప్రసాద్ , అంజయ్య , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## లంబాడిపల్లి లో ఘనంగా మార్కండేయ జయంతి

మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని లంబాడి పెల్లి లోపద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగాఉదయాన్నే స్వామి వారిని అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు, పద్మశాలి కులస్తులంతా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ల పంపిణీ చేశారు, కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్, మండలంలోని పద్మశాలి పద్మశాలి సంఘం స్థానిక నాయకులు పాల్గొన్నారు,

## మదర్ తెరిసా జాతీయస్థాయి అవార్డుకు ఎంపికైన గంధం నరేష్

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ గంధం నరేష్ మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించే జాతీయస్థాయి అవార్డుకు ఎంపికయ్యారు ఈ మేరకు మదర్ తెరిసా సేవ రత్న జాతీయస్థాయి అవార్డు 2026 కు ఆయనను ఎంపిక చేశారు గత 20 సంవత్సరాలుగా మిమిక్రీ ఆర్టిస్ట్ గా ఎంతో మందిని అనుకరిస్తూ చూపర్లను నవ్వుల పువ్వులను వెదజల్లుతున్న ధర్మారం మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన గంధం నరేష్ ఈ జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు ఉమ్మడి జిల్లా నుండి హర్షం వ్యక్తం చేస్తున్నారు అమెరికా యూనివర్సిటీ గతంలో గంధం నరేష్ సామాజిక సేవలను మిమిక్రీ సేవలను అందించినందుకు ఆయనకు డాక్టర్ ఎటును ప్రధానం చేశారు ఈ నేపథ్యంలో డాక్టర్ గంధం నరేష్ బాబుకు మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా సేవ రత్న జాతీయ పురస్కారాన్ని అందజేయనున్నారు ఈ సందర్భంగా ఆయనను ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖులు అభినందించి ఆశీర్వచనాలను అందజేశారు

## కల్వర్టు మరమ్మతు పనులనుప్రారంభించిన సర్పంచ్

మల్యాల/ ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జగ్గని ఓ ర్రె ప్రాంతంలో గల కల్వర్టు పై భారీ వర్షాలకు శిథిలావస్థకు చేరి రాకపోకలకు ప్రమాదకరంగా మారిన గుంత మరమ్మతు పనులను బుధవారం మల్యాల సర్పంచి బొట్ల జయ ,11వ వార్డు సభ్యులు శనిగరం తిరుపతి తో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,మూడు వార్డుల ప్రజలు రాకపోకలు సాగించే ఈ జంక్షన్ వద్ద ఏర్పడిన గుంతను యుద్ధ ప్రాతిపదికపై చేపట్టేందుకు గ్రామ పంచాయతీ మొదటి సమావేశంలో ఈ మేరకు యుద్ధ ప్రాతిపదికపై పంచాయతీ నిధులతో పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు, ఈఓ శ్రీకాంత్, ఏఈ ఇబ్రహీం, ఉపసర్పంచ్ వినయ్, వార్డు సభ్యులు గణేష్ , శ్రీనివాస్ ,కావేరి, రఘు నవీన్ , రేణుక, లహరి, రమణ ,అశ్విని ,మంజుల, లావణ్య పాల్గొన్నారు

## మల్యాల లో విశ్వరాథన్ మహారాజ్ రథయాత్ర

మల్యాల /ప్రభాతవార్త



బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథన్ మహారాజ్ చేపట్టిన మాభూమి లక్ష కిలోమీటర్ల రథయాత్ర బుధవారం మల్యాల కు చేరింది, ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం మల్యాల లో పలు ప్రాంతాలను సందర్శించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు, మురుగు కాలువల పరిస్థితి అధ్వానంగా ఉందని, పలుచోట్ల అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ ల వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదంలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, బీసీ, ఎస్సీ ,ఎస్టీ ప్రజలు ప్రాథమిక సౌకర్యాలకు నోచుకోక అన్యాయానికి గురవుతున్నారు, కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి దువ్వాక శివ అధ్యక్షులు మానాల కిషన్ ఉపేంద్ర పాల్గొన్నారు,

## పైడిమడుగు మండల పరిషత్ పాఠశాలకు డ్రమ్ముల విరాళం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలోని జిల్లాపరిషత్ ప్రాథమిక పాఠశాలకు 2004-05 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు రెండు డ్రమ్ములను విరాళంగా అందజేశారు. పాఠశాల అవసరాలను గుర్తించి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బడుగు భూమేశ్వర్, ఉపసర్పంచ్ సుజాత శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల ప్రభాకర్ పూర్వ విద్యార్థులను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.



## సమ్మక్క - సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో నిర్వహించనున్న శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతరకు సంబంధించి జాతర పోస్టర్‌ను జాతర కమిటీ సభ్యులతో కలిసి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ బాబు





బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వ పరంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్యం, రవాణా వంటి మౌలిక వసతులను పకడ్బందీగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాతర కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. జాతర ఏర్పాట్లను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య బదిలీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య బుధవారం హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. రాష్ట్రంలోని 47 మంది మున్సిపల్ కమిషనర్లను పురపాలక శాఖ బదిలీలు చేపట్టగా అందులో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పని చేస్తున్న సమ్మయ్య హైదరాబాద్ కు బదిలీ కాగా నల్గొండ మున్సిపల్ కమిషనర్ గా పని చేస్తున్న సయ్యద్ ముసాబ్ అహ్మద్ హుజురాబాద్ కమిషనర్ గా ప్రభుత్వం బదిలీ చేసింది.

## కాంగ్రెస్ లో పలువురి చేరిక

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుధవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆకర్షితులమై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ లోకి వస్తున్నారని అన్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో కోయల్కార్ భారతి, బాలాజీ, ఏబివిపి నాయకుడు నాగా సుమన్, దుర్గాజి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సామాజిక సేవలను అలవర్చుకోవాలి

### -- ఎంపిడివో సునీత

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

విద్యార్థులు సామాజిక సేవలను అలవర్చుకోవాలని హుజురాబాద్ ఎంపిడివో తూర్పాటి సునీత అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యనభ్యసించే సమయంలో




చదువు ఒక్కటే కాకుండా సామాజిక అంశాల పై ఆసక్తి ఉండాలన్నారు. ప్రత్యేక శిబిరాల ద్వారా సమాజం పట్ల అవగాహన పెరుగుతుందని, ఉత్తమ అభిరుచి గల భావి భారత పౌరులుగా తయారవుతారని అన్నారు. శ్రమదానం అలవర్చుకోవాలని, వ్యక్తిత్వ వికాసం, వాక్చాతుర్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అన్నారు. గ్రామ సర్పంచ్ కోడిగూటి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవలు చేయాలని, సమాజంలో ఆదర్శ వంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదేలు కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రామంలో వారం రోజుల పాటు శ్రమదానం, సామాజిక అవగాహన కార్యక్రమాలు చేపట్టి గ్రామ ప్రజల మన్ననలను పొందాలన్నారు.

## కన్నుల పండువగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల పరిధిలోని మామిడాలపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ భూ నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర పండితులు డా. నమిలికొండ శ్రీధరాచార్యులు, ఆలయ అర్చకులు



సంతోషాచార్యుల పర్యవేక్షణలో వేద మంత్రోచ్చారణల మధ్య ఈ వేడుక అంగరంగ వైభవంగా సాగింది. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## సమ్మక్క - సారలమ్మ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలో సమ్మక్క - సారలమ్మ జాతరకు సంబంధించి మేడారం వడ్డే పూజారుల చేత మాజీ సర్పంచ్ కనిగరపు సమ్మయ్య బహూకరించిన నూతన సమ్మక్క - సారలమ్మ ధ్వజస్తంభాలను గ్రామంలో పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించి, జాతర చైర్మన్ చేరాల రోహిత్ నేత ఆధ్వర్యంలో జాతర గద్దెల వద్ద ప్రతిష్టించి పునర్నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా సమ్మక్క - సారలమ్మ జాతరను పురస్కరించుకొని గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, సర్పంచ్ పబ్బు సతీష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, మౌటం బాలాజీ, మౌటం రమేష్, పెరుమాండ్ల పరుశురాములు, చందుపట్ల నరసింహా రెడ్డి, పోడేటి బిక్షపతి, విష్ణుదాసు వంశీధర్ రావు, జనగాని శివకృష్ణ, ఆన్‌కార్ అశోక్, ఆడెపు విజయ, కొల్లూరి కుమార్, ఆడెపు శ్రీకాంత్, మొగిలిచర్ల శ్రీనివాస్, వైనాల వంశీ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల పద్మశాలి కులస్తులు కలిసి శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతిని పురస్కరించుకొని బుధవారం కమలాపూర్ కమ్యూనిటీ హాల్ లో భక్త మార్కండేయుని ఫోటోకు పూలమాల వేసి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. మార్కండేయ మహర్షి ఆశీస్సులు పద్మశాలి



కులస్తులపై ఉండాలని, కులస్తులందరూ సమైక్యంగా ఉండి, కులాభివృద్ధికి కృషి చేయాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తౌటం ఝాన్సీ రాణి రవీందర్, బొప్ప శివ శంకర్, తుమ్మ శోభన్ బాబు మాట్లాడుతూ మార్కండేయ మహర్షి జీవితం గొప్పదని, ఆయన ఆశీస్సులు కులస్తులపై ఉండాలని కోరారు. కులస్తులందరూ సమైక్యంగా ఉండి, కులాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ, రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి తవుటం రవీందర్, కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివ శంకర్, పద్మశాలి జిల్లా సంఘ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు పోరండ్ల రమేష్, జిల్లా కార్యదర్శి తుమ్మ శోభన్ బాబు, పద్మశాలి గ్రామ శాఖ నాయకులు దాసి శంకరయ్య, చీరాల సారంగం, మెండు రమేష్, కనుకుంట్ల అరవింద్, పోరండ్ల కుమారస్వామి, పోరండ్ల రాజు, తుమ్మరాజు, చేనేత సహకార సంఘం కార్మికులు పాల్గొన్నారు.

## ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి..

### కోనేటి నాగరాణిఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)14 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగరాణి పిలుపునిచ్చారు. బుధవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో జండా ఆవిష్కరించి పోస్టర్ రిలీజ్ చేసిన ఈ సందర్భంగా కోనేటి నాగరాణి



మాట్లాడుతూఅఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలు ఈ నెల 25 నుండి 28 తేదీల వరకు హైదరాబాదులోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో వైభవంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా 25వ తేదిన హైదరాబాదు నగరంలోని ఎన్టీఆర్ గార్డెన్స్ ప్రాంగణంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. "మహిళల హక్కుల రక్షణ, సంక్షేమం, భద్రత, గౌరవం కోసం ఐద్వా నిరంతరం మిలిటెంట్ పోరాటాలను నడిపిందని అన్నారు. పసిపిల్లల నుండి వృద్ధుల వరకు మహిళలపై జరుగు దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, వేధింపులపై రాజీ లేకుండా పోరాడిందని తెలిపారు.ప్రభుత్వాలు మహిళలను రెండవ పౌరురాలిగా చూస్తున్న పరిస్థితిని తీవ్రంగా ఖండించారు.స్త్రీపురుషులు సమానులే కానీ పాలక వర్గాలు మత భావాలను రెచ్చగొట్టి మహిళలను వంటింటికే పరిమితం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మనుస్మృతి ప్రతి మహిళ తన మైండ్ లో నుంచి తొలగించు కోవాలని సూచించారు.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 33!! రిజర్వేషన్ పార్లమెంటు !! అసెంబ్లీలలో అమలు,మహిళలకు పని ప్రదేశాలలో భద్రత,మహిళలు, బాలికలకు పౌష్టికాహారం !! ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవాలని లింగవివక్ష నిర్మూలనకు ప్రభుత్వాలు చట్టసభల్లో పురోగతి చూపాలని ఆమె డిమాండ్ చేశారు.మహాసభలను విజయవంతం చేయడానికి గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తూ పెద్ద ఎత్తున మహిళలను సమీకరి చనున్నట్లు తెలిపారు.జనవరి 25,వ తేదీన బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి ఐక్యతను ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకురాలు మాతంగి సుమలత, నాయిని రజిత, లక్ష్మి ,మల్లమ్మ, బొర్ర పుష్ప, బరిగెల శారద, బొర్ర అఖిల, స్రవంతి పాల్గొన్నారు.

## త్రీటౌన్ ఇన్స్పెక్టర్ గా తిరుమల్ బాధ్యతల స్వీకరణ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ గా తిరుమల్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.వారం రోజుల క్రితం జరిగిన బదిలీల్లో జాన్ రెడ్డి బదిలీ కావడంతో విధులు నుండి రిలీవ్ అయ్యారు.మంగళవారం జరిగిన ఇన్స్పెక్టర్ ల బదిలీల్లో తిరుమల్ కు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ గా అవకాశం కల్పించడం తో బాధ్యతలు చేపట్టారు.

## కేంద్రం బలహీన వర్గాల ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దు

జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి శ్రీ దేవేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త




మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని పునరుద్దరించాలని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి శ్రీ దేవేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామంలో ఉపాధి హామీ వర్కర్స్ తో విజయలక్ష్మి శ్రీ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం సరైన నిర్ణయం కాదన్నారు. మహాత్మా గాంధీ గారు మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప మహనీయుడని గాంధీ గారి పేరు లేకుండా చేయాలని కేంద్రంలోని బిజెపి పాలకులు కుట్రలు చేస్తున్నారని విజయలక్ష్మి శ్రీ ఆరోపించారు. ఎంతోకాలంగా దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంజి ఎన్ ఆర్ ఇ జిఎ ప్రజల ఉద్యమాల ఫలితంగా రూపుదిద్దుకుంది. ప్రతి చేతికి పని, పనికి తగ్గ వేతనం అనే హామీని ఈ పథకం ద్వారా ప్రజలకు సిద్ధించ్చిందన్నారు .గ్రామీణ భారతంలో పని కోరుకునే వారికి చట్టబద్ధమైన హక్కును కల్పించిందని ఆమె గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా 100 రోజులు ఉపాధికి కూలీలకు భరోసా కల్పిస్తూ హామీ ఇచ్చిందని, వికేంద్రీకృత పాలనను బలోపేతం చేసిందన్నారు. మహిళలు, భూమిలేని నీరుపేదలను శక్తివంతం చేసిందని కొనియాడారు. ఇంతటి మహోన్నత పథకం కు జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెడితే ఓర్వలేని బిజెపి ప్రభుత్వం, అయన పేరును తొలగించాలని నిర్ణయం తీసుకొని, గాంధీజీ పేరు మార్పు, విలువల పట్ల ఉన్న దీర్ఘకాల అసౌకర్యాన్ని ఆ నమ్మకాన్ని ప్రతిబింబించేలా చేస్తుంది. ప్రజాకేంద్రిత సంక్షేమ చట్టంతో జాతిపితకు ఉన్న అనుబంధాన్ని తొలగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని విజయలక్ష్మి శ్రీ గారు దుయ్యాబట్టారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ను రద్దు చేయడానికి బిల్లులను ప్రవేశ పెట్టడం ద్వారా అత్యంత ఆందోళనకరమైన ఉద్దేశ పూర్వకమైన అడుగు వేసింది చరిత్రత్మకమైన హక్కుల ఆధారిత ప్రజల చట్టాన్ని బలహీనపరచడం భారతదేశంలో అత్యంత గుర్తింపు పొందిన సంక్షేమ చట్టం నుండి మహాత్మా గాంధీ పేరు విలువలను తొలగించేందుకు చేసిన రాజకీయ కుట్ర అని ఆమె విమర్శించారు. అనాలోచిత నిర్ణయాలతో కేంద్రం వ్యవహరించడం ప్రజా వ్యతిరేకమని ఆమె పేర్కొన్నారు..కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్రం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజయలక్ష్మి శ్రీ డిమాండ్ చేశారు. తదుపరి మహిళలతో మాట్లాడి కేంద్రం కుట్ర పూరిత ధోరణి వివరించి, కూలీల ఇబ్బంది, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి బాలికలకు, మహిళలకు ఇందిరా ప్రియదర్శని ఉడాన్ కార్యక్రమం లో భాగంగా సానిటరీ న్యాప్ కిన్ లనీ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ జున్ను కవిత మహిళల పాల్గొన్నారు.

## నూతన భవనంలోకి మర్రిగడ్డ ఉప ఆరోగ్య కేంద్రం

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి వచ్చింది, గ్రామంలో నిర్మించిన ఉప ఆరోగ్య కేంద్రాన్ని రెండున్నర సంవత్సరాల క్రితం ఆగమేఘాల మీద ప్రారంభించి నిరుపయోగంగా వదిలేశారు, ఈ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి మంచినీటి సౌకర్యం, విద్యుత్తు సౌకర్యం లేకపోవడంతో నిరుపయోగ మారింది, మంచినీటి,విద్యుత్ సౌకర్యం లేకపోయినప్పటికీ అధికారులు ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ సీ డి కార్యక్రమాన్ని నిర్వహించారు, ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రంలో రోగులకు, గర్భిణీలకు,బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న సేవలను హెచ్ ఈ ఓ లు ఆంజనేయులు, రాజేందర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, ఆశా కార్యకర్త మమత ఉన్నారు.



## మేడారం జాతర భద్రత,రవాణా ఏర్పాట్లపై ఎస్పీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జగిత్యాల జిల్లా ఎస్పీ!!అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు.బుధవారం జగిత్యాల ఎస్పీ కార్యాలయంలో మేడారం జాతర భద్రత విభాగాధిపతి హోదాలో ఆయన ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో మేడారం జాతర సందర్భంగా భక్తుల రవాణా,తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు,ట్రాఫిక్ నియంత్రణపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసులు, ఆర్టీసీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జాతర రూట్ మ్యాప్, అదనపు బస్సుల కేటాయింపు, బస్టాండ్ల వద్ద భద్రత అత్యవసర సేవలపై కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది ఈ సమీక్షా సమావేశంలో వరంగల్ రీజినల్ మేనేజర్ భాను ప్రసాద్,కరీంనగర్ రీజినల్ మేనేజర్ రాజు,మెదక్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ మూర్తి,జగిత్యాల డీఎస్పీ రఘు చందర్,జగిత్యాల డిపో మేనేజర్!!కె.కల్పన పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు జోగ గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉదయం నుండి పద్మశాలీలు మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలను నిర్వహించి స్వామివారిని అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా జోగంగాధర్ మాట్లాడుతూ చిరంజీవిగా ప్రసిద్ధిగాంచిన మార్కండేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షి ంచారు.పద్మశాలీల ఆరాధ్య దైవమైన మార్కండేయని అడుగుజాడల్లో నడవాలని కుల బాంధవులంతా ఐక్యమత్యంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిప్ప గంగాధర్,అంకం రోషన్,పద్మశాలి సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పేరుతో రైతులకు మోసం.

... రాజాపేట జనవరి 21 ప్రభాతవార్త:

తహసిల్దార్ కార్యాలయం నుండి పంట పొలాల సేద్యం లెక్కలు బోర్ల వివరాలను సర్వే చేసేందుకు వచ్చినామని నమ్మబలికించిన మోసగాడు ఒకే రోజు పదిమందికి పైగా రైతులను బురిడీ కొట్టించిన సంఘటన రాజపేట మండల కేంద్రంలో బుధవారం నెలకొంది. బాధిత రైతు గుంటి రాజయ్య విలేకరులకు తాను మోసపోయిన విషయాన్ని వివరించారు. తన వ్యవసాయ భావి వద్ద పొలం పనులు చూసుకుంటున్న సమయంలో ద్విచక్ర వాహనంపై గతంలో ఎన్నడూ చూడని ఓ వ్యక్తి వచ్చి బోర్లు, భూమి సేద్యం వివరాల గూర్చి అడిగి నమోదు చేసుకున్నాడని చెప్పారు. ఫోన్ నెంబర్ కావాలని ఓటీపీ వస్తుందని తెలిపి గుంటి రాజయ్య ఫోన్ నెంబర్ సేకరించినట్లు చెప్పాడు. ఇదంతా ఎందుకు చేస్తున్నావని సదరు రైతు రాజయ్య అడగడంతో సేద్యం చేసిన వారికే రైతుబంధు డబ్బులు వస్తాయని అందుకోసమే సర్వే చేస్తున్నట్లు సదరు మోసగాడు తెలిపాడని అన్నాడు. బైక్ పై వచ్చిన వ్యక్తి అక్కడి నుండి వెళ్లిపోయిన వెంటనే రైతు రాజయ్య ఫోన్ బ్లాక్ అయినట్లు చెప్పాడు. రాజయ్య బ్యాంకు ఖాతాలో ఎక్కువడబ్బు లేదని 2000 రూపాయలు మాత్రమే ఉన్నట్లు చెప్పాడు. ఈ విషయం దావనంల మండలం మొత్తం వ్యాప్తి చెందడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. అపరిచిత వ్యక్తులకు ఫోన్ నంబర్లు ఇవ్వకూడదని ఎలాంటి వ్యక్తిగత సమాచారం చెప్పవద్దని పలువురు కోరుతున్నారు.

## తుంగూర్ లో ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు

బీర్ పూర్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో పద్మశాలి సేవా సంఘం పద్మశాలి సంఘ భవనంలో శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని వైభవంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలను నిర్వహించి పలు పుష్పాలతో స్వామివారిని చక్కగా అలంకరించి మంగళహారతులను సమర్పించారు. ఈ పూజాక్రతులను అర్చకులు మార్కండేయ ఋషి నిర్వహించారు. సంఘ భవనానికి విచ్చేసిన భక్తులు పద్మశాలి కులస్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలను అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులు తమ కులదైవం మార్కండేయుని మనసులో స్మరించుకొని తమ గోత్రనామాలతో ఇష్టదైవం కు పూజాధి కార్యక్రమాలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, గిరి ధావర్ రాహుల్ మార్కండేయ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, ఉప అధ్యక్షులు అడేపు వెంకటేష్, క్యాసియర్ మల్లేష్,మరియు నారాయణ,మల్లేశం,లక్ష్మణ్,సురేష్ మరియు పద్మశాలి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సనుగుల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా బృందం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ప్రాథమిక పాఠశాలను జిల్లా ప్యానెల్ టీం బృందం సభ్యులు బుధవారం సందర్శించారు, అన్ని తరగతులను పరిశీలించి విద్యార్థుల కనీస అభ్యసన స్థాయిలను పరీక్షి ంచారు, పాఠశాలలోని మౌళిక వసతులను పరిశీలించారు, అందరు ఉపాధ్యాయులు భోదనోపకరణాలు వినియోగిస్తు పాఠాలు భోదిస్తున్నారు వర్క్ షీట్స్ వినియోగిస్తూ పిల్లలతో ప్రాక్టీస్ చేయిస్తున్నారని పాఠశాల పరిశుభ్రత పరిసరాలు భాగుంన్నాయని ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహిస్తున్నారని చదువులో వెనుకబడిన విద్యార్థులకు రెమేడియల్ పరీక్షలు నిర్వహిస్తున్నారా అని తెలుసుకున్నారు,లెస్సన్ ప్లాన్, హ్యాండ్ బుక్ వినియోగిస్తూ ప్రత్యక్ష భోదన చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, పాఠశాల ఉపాధ్యాయులను ఎమ్ ఎన్ ఓ జలందర్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో ఆర్.పి లు కనుకయ్య, స్వరాజ్యలక్ష్మి శ్రీ, ఉపాధ్యాయులు మేకల పద్మ, నాతరి నాగమణి, చింతల హరిప్మ, నవ్యలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

మద్దిరాల /జనవరి 21: ప్రభాత వార్త :

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం రాత్రిచోటుచేసుకుందిమండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలోరికార్డు అసిస్టెంట్ గా పని చేస్తున్న మచ్చుకూరి రాజేష్ కుంటపల్లి నుండి మద్దిరాల వైపుకు వస్తుండగా గ్రామ శివారులో అతనికి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో, తలకు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లి విజయలక్ష్మి శ్రీ ఫిర్యాదు మేరకు మండల కేంద్రానికి చెందిన అంతటి కుమారస్వామి ట్రాక్టర్ పై అనుమానం రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరన్న తెలిపారు అనంతరం పోస్టుమార్టం చేసి మృతదేహంనుబంధువులకు అప్పగించారు

## బయ్యారంలో ఘనంగా మార్కండేయ జయంతి

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 21.**

బయ్యారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ పాల్గొన్నారు. భక్త మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి సంఘం ఫంక్షన్ హాల్ లో బయ్యారం మండల పద్మశాలి సంఘం వారు ఘనంగా జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్త మార్కొండేయ కమిటీ వ్యవస్థాపకులు అనబత్తుల అంతయ్య, పద్మశాలి బయ్యారం మండల అధ్యక్షులు చలమళ్ళ నాగేశ్వర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు గడదాసు వెంకన్న ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గుతండా గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, వార్డు సభ్యులు వట్టం సావిత్రి, ఈసం పావని, కొండపల్లి లక్షి ్ర, తునికిపాటి అనూష, తమ్మిశెట్టి రాందాస్, తునికిపాటి నాగేందర్, బానోత్ అజయ్, మోరం ప్రభాకర్, కొదుమూరి యాకంభ్రం, గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**.పెనుబల్లి మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి**

**పెనుబల్లి, జనవరి 21, ప్రభాతవార్త:**

ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరుగుతున్న ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) పెనుబల్లి మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి కోరారు. బుధవారం మండల పాడు లంకపల్లి గ్రామంలో బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 25వ తేదీన జరిగే బహిరంగ సభకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమాజంలో వరకట్నం, బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా మహిళల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచాలన్నారు. మద్యం అమ్మకాలపై నియంత్రణ కేరళ తరహాలో సమయపాలన ఉండాలన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రూ. 2500 పథకాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మర్రి రజిని, తడికమల్ల సునీత, గాయం నాగమణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## వనమ్ మహిళా సహకార సంఘం సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న,జంగా. రాఘవరెడ్డి

**కాజీపేట్ జనవరి21(ప్రభాతవార్త)**

ఎఫ్ఎంఎం సాంఘీక సంస్థ ఆద్వర్యంలో వనమ్.రవి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జంగా.రాఘవరెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల అభివృద్ధిని ప్రధాన లక్ష ్యంగా పెట్టుకుని పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. మహిళలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించడమే కాకుండా వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా కీలక నిర్ణయాలుతీసుకుంటోంది. మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిష్టాత్మక పథకాలలో ముఖ్యమైనది“ఇందిరమ్మ ఇళ్లు”. దేశ తొలి మహిళా ప్రధాని, మహిళా శక్తికి ప్రతీక అయిన దివంగత ఇందిరా గాంధీ పేరుతో ఈ ఇళ్ల నిర్మాణం చేపట్టడం గర్వకారణం. స్వంత ఇల్లు లేని నిరుపేద మహిళలకు పక్కా ఇల్లు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ఇందిరమ్మ ఇళ్ల ప్రధాన లక్ష ్యం. మహిళలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించడమే కాకుండా వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అదే విధంగా మహిళల రోజువారీ ఖర్చులను తగ్గించి వారి ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేసింది. దీని వల్ల ఉద్యోగాలు, విద్య, వైద్యం వంటి అవసరాల కోసం మహిళలు ఎలాంటి ఆర్థిక భారమూ లేకుండా స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశం లభిస్తోంది. ఇది మహిళల చలనం, స్వతంత్రతను మరింత పెంచుతోంది. ఇళ్లలో విద్యుత్ ఖర్చు భారాన్ని తగ్గించేందుకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తూ మహిళలకు పెఊరట కల్పించింది. విద్య, ఉపాధి, ఆరోగ్యం, నివాసం, రవాణా వంటి ప్రతి రంగంలో మహిళలకు మేలు చేసే విధంగా విధానాలు రూపొందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రానున్న రోజుల్లో మహిళల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘీక సంస్థ వనమ్ మహిళా సహకార సంఘం సీఈఓ, ఎస్ఆర్. నిర్మల మేనేజర్ అజయ్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ కుమ్మరి. రవికుమార్, మహిళలు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

## నూతన సర్పంచ్‌లు పంచాయతీ రాజ్ చట్టానికి అనుగుణంగా పాలనందించాలి

**- జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- నూతన సర్పంచ్‌లకు ఐదు రోజుల శిక్షణ**

వేములవాడ, ప్రభాతవార్త:







నూతన సర్పంచ్‌లు పంచాయతీ రాజ్ చట్టానికి అనుగుణంగా పాలనందించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మంలాల సర్పంచ్‌లకు వేములవాడలోని జవహర్ లాల్ నెహ్రు బిఈడి కాలేజీలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, బుధవారం ఇన్‌ఛార్జి కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ముందుగా నూతన సర్పంచ్‌లకు అభినందనలు తెలిపారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 1/3 కోరం ఉండేలా చూసుకోవాలని, ప్రతి ఏడాది ఆరు గ్రామస్తులు నిర్వహించాలన్నారు. గత సమావేశం అంశాలు, తీర్మాణాలు చర్చించాలని, ప్రస్తుత సమావేశంలో ప్లానింగ్, అమలుపై చర్చించాలని సూచించారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు నిత్యం చేయించాలని, ఇండ్లు, వివిధ ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలోని డంపింగ్ యార్డ్, సెగ్రిగేషన్ షెడ్లు వినియోగంలోకి తీసుకు రావాలన్నారు. ప్రభుత్వ ఆదాయ వనరుల కేటాయింపుతోపాటు స్థానిక ఆదాయ వనరులు చూసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించాలని పేర్కొన్నారు. లబ్ధిదారులతో పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీకి నూతన బిల్డింగ్ ఉండాలని, పెద్ద పెద్ద గ్రామ పంచాయతీలలో మహిళా సంఘాలకు భవనాలు నిర్మించుకునేందుకు రూ.10లక్షల నిధులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నుంచి మంజూరు అవుతాయని, మిగతా రూ.10లక్షలు గ్రామ పంచాయతీ లేదా మహిళా సంఘాల ఖాతాల నిధులు వినియోగించేలా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సర్పంచ్‌లు ఉత్తమ పని తీరుతో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన పాలన అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, వివిధ మండలాల ఎంపిడిఓలున్నారు.

## రాణించిన చిలుకూరు జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు

**చిలుకూరు, జనవరి 21, ,ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో మండల వ్యాప్తంగా సాంఘిక శాస్త్ర మండల స్థాయి ప్రతిభ పరీక్షలు బుధవారం నిర్వహించారు. ఈ ప్రతిభ పరీక్షల్లో ఇంగ్లీష్ మీడియం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలుకూరు చెందిన విద్యార్థులు భానోత్ ఐశ్వర్య ప్రథమ స్థానం. బాల బోయిన శ్రీరామ్ ద్వితీయ స్థానం సాధించారు, అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆచార్యుల గూడెం విద్యార్థి మూసి నవ్యశ్రీ తృతీయ స్థానం సాధించారు. తెలుగు మీడియం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలుకూరు విద్యార్థి ఎం వెంకట గోపి ప్రథమ స్థానం, కె వర్షిత ద్వితీయ స్థానం, ఎం నందిని తృతీయ స్థానం సాధించారు

## వేములవాడ మున్సిపల్ కమిషనర్‌గా సంపత్ కుమార్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ మున్సిపల్ కమిషనర్‌గా సంపత్ కుమార్‌ను నియమిస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వేములవాడ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన అన్వేష్ కుమార్‌ను మంచిర్యాలకు బదిలీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కమిషనర్ల బదిలీల్లో భాగంగానే వేములవాడ మున్సిపల్ కమిషనర్ బదిలీ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే కమిషనర్ల బదిలీలు జరిగాయి.

## అభివృద్ధి పనులకు భూమి పూజ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడల 11వ డివిజన్ విద్యానగర్‌లో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణంకు బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీర్ మొహమ్మద్ భూమి పూజ చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో వార్డులో రూ.10లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. వేములవాడ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

## జర్నలిస్టు సమాజ సంక్షేమమే టియూడబ్ల్యూజెహెచ్ 143లక్ష్యం

**- టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా**





**వేములవాడ, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని యావత్ జర్నలిస్టు సమాజ సంక్షేమం, హక్కుల సాధనకై తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియుడబ్ల్యూజెహెచ్ 143 పోరాటం చేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా అన్నారు. చందుర్తి నూతన ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఎన్నికలు మంగళవారం చందుర్తి మండల కేంద్రంలో జరిగాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు లింగాల తిరుమల్, ఉపాధ్యక్షులు రాజూరి విష్ణు, ప్రధాన కార్యదర్శి మ్యాకల కొమురయ్య, కోశాధికారి మేడిశెట్టి మధు, కార్యదర్శి వంకాయల కార్తీక్, కొడగంటి గంగాధర్, గౌరవ అధ్యక్షులు లింగాల లింగయ ్య, ఏనుగుల కృష్ణ, గౌరవ సలహదారులు గొట్టె మనోహర్, కార్యవర్గ సభ్యులు రాజూరి సద్గుణ చారి, రాజూరి రఘురాం, బొట్లవార్ శ్రీనివాస్, నక్క యాకూబ్, మర్రి నిశాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా గత పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులఅ అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఇటీవల విడుదల చేసిన జీవోను సవరించాలని రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. యూనియన్ ఆందోళన కార్యక్రమాలకు తలొగ్గిన ప్రభుత్వం జీవోను సవరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. చందుర్తి ప్రెస్‌క్లబ్ బలోపేతం కోసం కృషి చేసిన అజీమ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లింగాల లింగయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమ్, జిల్లా నాయకులు అలీ, విజయ్‌తోపాటు తదితరులున్నారు.

## మాతా శిశు కేంద్రంలో మరింత మెరుగైన సేవలు

అవసరమైనన్ని మందులు అందుబాటులో ఉంచాలి

రక్త పరీక్షల నిర్వహణకు అవసరమైన పరికరాలపై వివరాలు ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మ్మాత శిశు ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం (ఎంసిహెచ్) ద్వారా మరింత మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. ఎంసిహెచ్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని హెల్ప్ డెస్క్, స్కానింగ్ రూమ్, చిన్న పిల్లల వార్డు, ఆప్తామాలజిస్ట్ ఓపి వార్డ్, ఫార్మసీ, ఆర్థో, జనరల్ వార్డులను, ప్రసూతి ఓపి, పాలాటివ్ కేర్ వార్డ్, డయాగ్నోస్టిక్ హబ్, బ్లడ్ బ్యాంక్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఫార్మసీ స్టోర్‌లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ల్యాబ్‌లో రక్త పరీక్షల నిర్వహణకు ఏమైనా పరికరాలు అవసరం ఉంటే వివరాలు అందించాలని అన్నారు. ఎంసిహెచ్‌లో గర్భిణీ మహిళలకు, పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏవైనా పరికరాలు అవసరమైతే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పనులను కలెక్టర్ పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పిఓ డాక్టర్ వాణిశ్రీ, ఆరఎంఓ డాక్టర్ విజయ్, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్ తదితరులున్నారు.

## జెఎన్‌టియులో బి జోన్ స్థాయి కబడ్డీ టోర్నీ బ్రోచర్ ఆవిష్కరణ

రామగిరి, ప్రభాతవార్త:



మంథని జెఎన్‌టియులో కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 25, 26 తేదీలలో బి జోన్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నారు. టోర్నమెంట్ బ్రోచర్‌ను బుధవారం కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, మంథని పిఐ బి.రాజుతో కలిసి ఆవిష్కరించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లోని జెఎన్‌టియు హెచ్ యూనివర్శిటీ పరిధిలోనీ బిటెక్, ఎంబిఎ, ఎంసిఎ, ఫార్మసి కళాశాలల టీంలు టోర్నమెంట్‌లలో పాల్గొననున్నాయి. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో మ్యాట్ పైన టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు క్లబ్ నిర్వహకులు ఎల్. సత్యనాయక్, బి.లక్ష్మణ్, బి.శ్రీనివాస్ తెలిపారు. టోర్లమెంటులలో పాల్గొంటున్న క్రీడాకారులకు ఉచితంగా బసతోపాటు భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, క్రీడాకారులున్నారు.

## జేఇఇ మెయిన్స్ ప్రవేశ పరీక్ష ప్రారంభం

రామగిరి, ప్రభాతవార్త:

మంథని జెఎన్‌టియులో బుధవారం జేఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్ష ప్రారంభమైంది. ఐదు రోజుల పాటు జరిగే పరీక్షలలో మొదటి రోజున ఉదయం 69 మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరు కాగా 68 మంది హాజరయ్యారు. సాయంత్రం జరిగిన పరీక్షలో 71 మందికి 70 మంది హాజరు కాగా ఒకరు గైర్హాజరైనట్టు ప్రిన్సిపల్ బి.విష్ణువరన్ తెలిపారు. విద్యార్థులను పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించిన అనంతరమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. అలాగే పరీక్ష జరుగుతున్న ల్యాబ్‌లో జామర్లను సైతం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంథని సీఐ రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఎస్సై దివ్య, పోలీసు సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

## సింగరేణిని కొల్లగొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్,

టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

సింగరేణి ఆర్జీ 3 జిఎం కార్యాలయం ముందు ధర్నా

రామగిరి, ప్రభాతవార్త:





కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు సింగరేణి టెండర్లలో సైట్ విజిట్ నిబంధన పేరుతో కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణానికి పాల్పడి సింగరేణిని కొల్లగొడుతున్నారని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేతల అవినీతిని ఎండగడుతూ రామగిరి మండల కేంద్రంలోని సింగరేణి ఆర్జీ 3 జిఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్జీ 3 జిఎంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం టెండర్లు రద్దు చేసిందంటే అందులో మోసం ఉందని నిర్ధారణ అయిందని, ఇక విచారణ అవసరంలేదన్నారు. టెండర్ల విషయంలో జరిగిన మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు మాజీమంత్రి హరీష్ రావుకు నోటీసులు ఇచ్చి విచారణ పేరుతో మభ్యపెట్టే ప్రయత్నాలను, కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్‌ను యావత్ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆరఎస్ పార్టీ అంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీ అని, ప్రజల కోసమే పార్టీ ఉంటుందనే విషయాన్ని గుర్తించాలన్నారు. హరీష్‌రావుకు నోటీసులు ఇస్తే జంకిపోతారని అనుకుంటున్నారేమో కానీ బీఆరఎస్‌శ్రేణులు ఉవ్వెత్తున ఎగిసిపడి ఈ సింగరేణి సంస్థను కాపాడుకుంటున్నారని అన్నారు. బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బర్త్ రఫ్ చేసేలా కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, మేదర బోయిన కుమార్ యాదవ్, విజ్జగిరీ భూమన్న, దేవ శ్రీనివాస్, కాపుర బోయిన భాస్కర్, గాజుల ప్రసాద్, మంథనీ చంటి, అల్లం తిరుపతి, గిటుకు శ్రీనివాస్, దాసరీ మల్లేష్, కేశవరావు శ్రీకాంతరావు, వేగోలపు మల్లయ్య గౌడ్, దామెర శ్రీనివాస్, ఇబ్రహీం, యాకూబ్, సల్వాల సదానందం, తొట్ల శ్రీనివాస్, మెడగొని రాజన్న, బి శ్రావణ్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ ప్లాట్లలోని సమస్యలపై కలెక్టర్ సమీక్ష

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని లద్నాపూర్ పాత ఆర్ అండ్ ఆర్ (లక్షీ ్మ నగర్ ప్లాట్స్) ప్లాట్లలో సమస్యలపై బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. సర్పంచ్‌లు పల్లె ప్రతిమపివీరావు (రత్నాపూర్), వనం రాంచందర్ రావు (లద్నాపూర్), పెయ్యల సంధ్యసురేష్ (అక్కేపల్లి) సర్పంచ్‌లతో పాటు అన్ని శాఖల అధికారులతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఈ ప్లాట్లలో సమస్యలపై సర్పంచ్‌లు విన్నవించారు. రోడ్లు, డ్రైనేజీలు లేవని, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సమస్యలు తీవ్రంగా ఉందని సర్పంచులు తెలియజేశారు. దీంతో కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎస్టిమేషన్స్ తయారు చేయాలని పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. అక్కేపల్లి ఆర్ అండ్ ఆర్ సమస్యలపై విన్నవించగా గురువారం ఫీల్డ్ విజిట్ కి వస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ కాసబోయిన సురేష్, ఆర్జీ3 జీఎం సుంకర మధుసూదన్, తహసీల్దార్ పర్నంది సుమన్, ఎంపిడిఓ బద్రి శైలజరాణి, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్, డిఈ దాసరి రాజ్ కుమార్, ఏఈ మర్రి శృతి, ఎంపివో ఇట్టబోయిన మోనిక, పిఆర్ ఈఈ శంకరయ్య, డిఈ అప్పల నాయుడు, ఏఈ వరలక్ష్మి, విద్యుత్ డిఈ వెగ్గలం ప్రభాకర్, ఏడీఈ వంగల వెంకట నారాయణ, ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ చందుపట్ల మణిదీప్ రెడ్డి, సెక్రటరీలు గంగుల సంతోష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత కలెక్టరేట్‌లోని గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూలి గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి జాతీయ పతాక ఆవిష్కరణ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్దం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. గణతంత్ర వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, ఏసీపీ జి.కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ ,రమేష్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్ కాలనీలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక హనుమాన్ నగర్‌లో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దేవనపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. సంఘ అధ్యక్ష కార్యదర్శులు అర్చకులు సామీ శివదాస్ చేత ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మా శ్రీనివాస్, వ్యవస్థాపక అధ్యక్షులు బండారి రాయమల్లు, నాయకులు మంతు బిక్షపతి, దిడ్డి లక్ష ్మణమూర్తి, చిందం రాజేందర్, తాటిపాముల శ్రీనివాస్, ఇరువంటి రవి, బండారి శ్రీనివాస్, రాజ వీరు, స్వామి, కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ కేవీలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

ఎన్టీపీసీ పిటిఎస్‌లోని కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై సోషల్ మీడియా ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ యువతలో వేగంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం ఎంత ప్రమాదకరమో వివరించారు. ప్రధానంగా యువత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలు జరగవని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రోడ్డు భద్రత సందేశాలను వీటి ద్వారా వి!!స్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని వారు పేర్కొన్నారు.